# తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 2 | సంచిక : 282 | శుక్రవారం | 07 - 03 - 2025 | పేజీలు : 8 | వెల : 5.00 | www.telanganamuchatlu.in


## జానారెడ్డితో సీఎం రేవంత్ భేటీ..

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**



సీఎం రేవంత్ రెడ్డి.. కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జానారెడ్డి నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా సుమారు అరగంటకుపైగా వీరి మధ్య పలు అంశాలపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. అయితే జానారెడ్డితో సీఎం రేవంత్ భేటీపై ప్రభుత్వ వర్గాలలో ఆసక్తికర చర్చ నడుస్తోంది. జానారెడ్డిని ప్రభుత్వ ముఖ్య సలహాదారుగా జానారెడ్డిని నియమిస్తారని ప్రచారం జరుగుతోంది. ప్రభుత్వం అడిగితే సలహాలు ఇస్తాననని జానారెడ్డి బుధవారం మీడియాతో తెలిపారు. దీంతో వీరి భేటీపై అంతా ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. జానారెడ్డి వ్యాఖ్యల వల్లే.. ముఖ్య సలహాదారు పదవి ఆఫర్ చేయడానికి సీఎం వెళ్లారంటూ చర్చించుకుంటున్నారు. త్వరలో కేబినెట్ విస్తరణ ఉంటుందనే ఊహాగానాలతో ఈ భేటీ ప్రాధాన్యతతలను సంతరించుకుంది.




**ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ షురూ..**
**బీఆర్ఎస్‌కు దక్కనున్న ఒక స్థానం**
**ఎమ్మెల్సీ సీటు కోసం ముఖ్యనేతలు పోటాపోటీ**
**ఎమ్మెల్సీ ఎవరికి సీటు ఎవరికో..!**

## ఎమ్మెల్సీ సీటు కోసం.. పోటాపోటీ?

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు :**

తెలంగాణ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ షురూ అయింది. మార్చి 29 నాటికి మండలిలో ఐదు స్థానాలు ఖాళీ కాబోతు న్నాయి. వీరిలో మహమూద్ అలీ, ఎగ్గె మల్లేశం, సత్యవతి రాథోడ్, శేరి సుభాష్‌రెడ్డి, మీర్జా రియాజుల్ హాసన్ ఉన్నారు. ఈ స్థానాలను భర్తీ చేసేందుకు మార్చి 20వ తేదీన పోలింగ్ ప్రక్రియ నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ రావటంతో... అధికార పార్టీనే కాదు ప్రతిపక్ష బీఆర్ ఎస్ కూడా సిద్ధమవుతోంది. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంది. సంఖ్యా బలం పరంగా చూస్తే... వారికే మెజార్టీ సీట్లు దక్కను న్నాయి. ఇక ప్రతిపక్ష స్థానంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీకి ఒక్క సీటు దక్కే అవకాశం ఉంది. రాష్ట్రంలో మొత్తం 119 అసెంబ్లీ స్థానాలు ఉండగా? ఒక్క స్థానానికి 28 మంది సభ్యులను ప్రతిపాదికన తీసుకునే అవకాశం ఉంది. అయితే ఓటింగ్‌లో పాల్గొనే వారి సంఖ్యను బటి ఇది మారవచ్చు. అయితే సంఖ్యా బలం ప్రకారం చూస్తే బీఆర్ఎస్ తరపున 38 మంది ఎమ్మెల్యేలు గెలిచారు. అయితే వీరిలో 10 మంది పార్టీ మారారు. ప్రస్తుతం వీరి బలం 28గా ఉంది. వీరి సంఖ్య ప్రకారం.. వీరి ఖాతాలోకి ఒక ఎమ్మెల్సీ సీటు వచ్చే అవకాశం ఉంది. మరో సీటు కోసం అభ్యర్థిని నిలబెడుతుందా..? లేదా అనేది పార్టీ నిర్ణయించే అవకాశం ఉంది. దీనిపై త్వరలోనే క్లారిటీ రానుంది.బీఆర్ఎస్ ఖాతాలోకి తప్పకుండా ఒక్క ఎమ్మెల్సీ సీటు రానుంది. అయితే ఈ సీటు కోసం పలువురు నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందుకు సామాజిక సమీకరణాలతో పాటు సీనియార్టీ, విధేయత వంటి అంశాలను తెరపైకి తీసుకువస్తున్నారు. ప్రస్తుతం రిటైర్ అవుతున్న మహ్మముద్ అలీ, సత్యవతి రాథోడ్, శేరి సుభాష్ రెడ్డి మరోసారి ఛాన్స్ ఇవ్వాలని కోరుతున్నారు. ఇటీవలనే సత్యవతి రాథోడ్‌ను విప్‌గా నియమించారు. అయితే మరోసారి తనకు అవకాశం పక్కా అని ధీమా వ్యక్తం చేస్తున్నారు.వీరే కాకుండా బీఎస్పీ నుంచి చేరిన ఆర్ఎస్పీ ప్రవీణ్ కుమార్ కూడా రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనటంతో పాటు ప్రభుత్వం పోరాడుతున్నారు. ఇక గత ప్రభుత్వంలో గవర్నర్ కోటాలో దాసోజు శ్రవణ్ పేరును ఖరారు చేసినప్పటికీ.. నాటి గవర్నర్ ఆమోదముద్ర వేయలేదు. దీంతో దాసోజు శ్రవణ్‌కు తీవ్ర నిరాశ మిగిలింది. న్యాయ పోరాటం చేసినప్పటికీ ఫలితం దక్కలేదు. అయితే ఈసారి తనకు అవకాశం ఇవ్వాలని పార్టీ అధినేతను కోరుతున్నారంట..! ఇక మరికొంత మంది నేతలు కూడా ఎమ్మెల్సీ సీటును ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ విషయంలో పార్టీ అధినేత కేసీఆర్ ఆలోచన ఏ విధంగా ఉండబోతుందనేది ఆసక్తికరంగా మారింది. ఇదే నెలలో పోలింగ్ ప్రక్రియ ఉండటంతో?. త్వరలోనే పార్టీ తరుపున పోటీ చేసే అభ్యర్థిని ఖరారు చేసే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

## ఆగని మూగ జీవాల అక్రమ రవాణా

- యదేచ్చగా కభేళాలలకు తరలింపు.
- వరుసగా పట్టుబడుతన్న వైనం
- ఉక్కుపాదం మోపే దిశగా ములుగు జిల్లా పోలిసులు

**ములుగు జిల్లా, తెలంగాణ ముచ్చట్లు :**



మూగ జీవాల అక్రమ రవాణా మళ్లీ మొదలైయింది. కొంత కాలం పోలీసుల విస్తృత తనిఖీలు, విస్తృత చర్యలతో మౌనం వహించిన మూగ జీవాల అక్రమ రవాణా దారులు అదును చూసి మళ్లీ మూగజీవాల అక్రమ రవాణా షురూ చేసారు. పోలీసులు వీరి అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్న అక్రమార్కులు మాత్రం మూగజీవాల రవాణాకు కొత్త మార్గాలను ఏర్పాటు చేసుకుంటూ పోలీసులకు సవాల్‌గా నిలుస్తున్నారు. ఇందుకు నిదర్శనంగా గడిచిన రెండు నెలల వ్యవదిలో పలుమార్లు మూగజీవాలను అక్రమంగా తరలిస్తూ పోలీసులకు పట్టుబడిన ఘటనలు కనిపిస్తున్నాయి.చర్ల నుండి నూగూరు వెంకటాపురం, వాజేడు, ఏటూరునాగారం, తాడ్వాయి, గోవిందరావుపేట, ములుగు మండలాల మీదుగా హైదరాబాద్ లోని కభేళాలకు రోజు రాత్రి సమయంలో మూగ జీవాల అక్రమ రవాణా యదేచ్ఛగా కొనసాగుతుంది. మూగ జీవాలను రవాణా చేయడానికి అశోక్ లీ ల్యాండ్, బోలేరో, డీసీఎం, కంటైనర్, లారీ వంటి వాహనాలను వాడుతూ అక్రమ రవాణా యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు. అయితే మూగ జీవాలను అక్రమంగా తరలించే క్రమంలో చూసేవారికి అనుమానం రాకుండా అక్రమ రవాణా దారులు వాహనాలకు ప్రత్యేక మార్పులు చేసి చెక్‌పోస్టుల మీదుగా మూగజీవాలను ధర్జాగా కభేళాలకు తరలిస్తున్నారు. మూగ జీవాలను అక్రమంగా రవాణా చేసే అక్రమార్కులు రవాణా సమయంలో ఏస్కార్ట్‌గా ప్రైవేట్ వాహనాలను, ప్రైవేట్ వ్యక్తులను ఏర్పాటు చేసుకుని మూగజీవాల రవాణా కోనసాగిస్తున్నారు. ఇందులో.. మిగతా 6లో..




## సీఎం రేవంత్ రెడ్డికి ఎదురుదెబ్బ..!

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**

సీఎం రేవంత్ రెడ్డికి ఎదురుదెబ్బ తగిలింది. కొడంగల్ నియోజకవర్గంలోని హకీంపేటలో ఇండస్ట్రీయల్ పార్క్ కోసం ప్రభుత్వం చేపట్టిన భూసేకరణ నోటిఫికేషన్‌ను రద్దు చేసింది. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు భూసేకరణ చేపట్టవద్దని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆదేశించింది.ఫార్మా విలేజ్ ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం హకీంపేట, లగచర్ల, పోలెపల్లి, రోటిబండతండా, పులిచర్లకుంటతండా పరిధిలో సుమారు 1358.37 ఎకరాలను సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు గత ఏడాది ఆగస్టులో భూసేకరణకు నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే సీఎం రేవంత్ రెడ్డి అల్లుడు కంపెనీ కోసం భూసేకరణ అంటూ ఆరోపణలు రావడం, లగచర్ల రైతుల పోరాటం నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తగ్గింది. లగచర్ల, పోలేపల్లిలో ఫార్మా విలేజ్ నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకుంటున్నామని ప్రకటించింది. ఈ క్రమంలోనే మళ్లీ ఇండస్ట్రీయల్ కారిడార్ పేరిట హకీంపేటలో భూసేకరణ చేయడానికి సిద్ధమైంది. దీంతో పలువురు రైతులు భూసేకరణకు వ్యతిరేకంగా హైకోర్టును ఆశ్రయించారు. తాజాగా దీనిపై విచారణ జరిపిన హైకోర్టు.. భూసేకరణ ప్రక్రియకు స్టే విధిస్తూ తీర్పు వెలువరించింది. తదుపరి విచారణను వచ్చే నెల 7వ తేదీకి వాయిదా వేసింది.

## ఇఫ్లూ వీసీగా ప్రొఫెసర్ నాగరాజు నియామకం



**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**

ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ (ఇఫ్లూ) నూతన వైస్ ఛాన్సలర్‌గా ప్రొఫెసర్ నాగలపల్లి నాగరాజు నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర విద్యా శాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. నాగలపల్లి నాగరాజు ఈ పదవిలో ఐదేళ్లు కొనసాగనున్నారు. ఇంగ్లీష్ సాహిత్యం విభాగానికి చెందిన ఆయన ప్రస్తుతం ఒడిశాలోని గంగాధర్ మెహర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా సేవలు అందిస్తున్నారు. ఆయన సుదీర్ఘకాలం సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ కర్ణాటకలో అధ్యాపకుడిగా బాధ్యతలు నిర్వర్తించారు. త్వరలో ఆయన బాధ్యతలు స్వీకరించనున్నారు.

**బిఆర్ఎస్ దళిత నాయకున్ని చితకబాదినా**

## ధర్మసాగర్ సీఐ,ఎస్సై



- సీఐ,ఎస్సైని సస్పెండ్ చేయాలంటూ మాజీ ఎమ్మెల్యే రాజయ్య డిమాండ్
- పై అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలంటూ బాధితుడి వేడుకలు
- బాధితుడి ఇంటికెళ్లి పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య

వివరాలు 3లో..



## డోనాల్డ్ ట్రంప్ విధానాలను వ్యతిరేకించాలి..

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**

అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం డోనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలపై సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ట్రంప్ వివాదాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. ట్రంప్ విధానాలు ప్రపంచానికి ప్రమాదకరంగా తయారయ్యాయని ఆవేదన చెందారు. హైదరాబాద్‌లోని సీపీఐ కార్యాలయంలో గురువారం కె.నారాయణ మీడియాతో మాట్లాడుతూ.. జంతువులను వేటాడినటుగా అమెరికాలో ఉన్న అక్రమ వలసదారులను ట్రంప్ మిగతా 6లో..

## మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణకు సహకరించడం లేదు.

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**



అంబర్పేట నియోజకవర్గంలో హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం పర్యటించారు. అంబర్పేట నియోజకవర్గం లో బాగ్ అంబర్పేట్, నల్లకుంట, బర్కత్ పుర ప్రాంతాల్లో 4.90 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ కాంగ్రెస్ సీనియర్ నేత విహెచ్ , అంబర్ పేట కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి రోహిన్ రెడ్డి, ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ ,పలువురు నేతలు,అధికారులు పాల్గోన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ అంబర్పేట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత హనుమంతరావు ఆధ్వర్యంలో అంబర్పేట ఇంచార్జ్ రోహిన్ రెడ్డి ప్రతిపాదనలతో అంబర్పేట నియోజకవర్గం సంబంధించి దాదాపు 5కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసుకున్నాం. వీలైనంత తొందరలో పని పూర్తి చేయాలని అధికారులను ఆదేశిస్తున్నా. భవిష్యత్తులో నియోజకవర్గానికి సంబంధించి ఏ సమస్య ఉన్న పెద్దల ద్వారా తెలుసుకొని పరిష్కరింప చేస్తా. ముఖ్యమంత్రి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు ముందుకు తీసుకు పోతుంది. మహిళలకు ఉచిత బస్సు ,200 యూనిట్ల ఉచిత విద్యుత్ ,500 కి గ్యాస్,కొత్త రేషన్ కార్డులు ఇచ్చే కార్యక్రమం , ఇందిరమ్మ ఇళ్లు, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ , మహిళలకు వడ్డీ లేని రుణాలు, 55 వేల ఉద్యోగాలు భర్తీ చేసాం. అనేక కార్యక్రమాలు కొనసాగిస్తున్నాం. రాష్ట్రంలో బి.అర్.ఎస్.10 సంవత్సరాల పాలనలో ఆర్థిక విధ్వంసం జరిగిందని అన్నారు. ఒక సంవత్సర కాలంలో పాత ప్రభుత్వ కార్యక్రమాలు కొనసాగిస్తూనే ఎన్నో కార్యక్రమాలు చేపట్టాం . ప్రజల ఆకాంక్షల కనుగుణంగా హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచుతూ అన్ని రకాల కార్యక్రమాలు చేస్తున్నాం. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభు త్వం తెలంగాణ ప్రభుత్వం పక్షాన రాష్ట్రాల అభివృద్ధికి సహకరిం చాలని కోరుతున్నాం. బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదు, వరదలు వచ్చినప్పుడు సహకరించలేదు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణ కు సహకరించడం లేదు. మనం చేస్తున్న కార్యక్రమాలకు అడ్డుపడు తున్నారు. కిషన్ రెడ్డిని కోరుతున్నాం .. ఫెడరల్ సిస్టం లో ప్రభుత్వా లను గత పది సంవత్సరాలు అడగలేదని తప్పించుకున్నారు. మా ముఖ్యమంత్రి మంత్రులు మేము అనేక సందర్భాల్లో కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలిసి రాష్ట్ర అభివృద్ధికి సహకరించి నిధులు కేటాయించా లని విజ్ఞప్తి చేస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వానికి రావాల్సిన నిధులు ఇవ్వాల్సిందే నని అన్నారు.బరాబర్ అడుగుతా. రాష్ట్రానికి అన్యాయం చేస్తే పరిస్థితి తెస్తే కాంగ్రెస్ ప్రభుత్వం తిప్పి కొడతం. ఈ దేశంలో ప్రజాస్వానిక విధానం ద్వారా తెలంగాణకు సరైన నిధులు కేటాయి ంచాలని విజ్ఞప్తి చేస్తున్నాం. అడ్డుపడుతున్న వారు తెలంగాణ ప్రయో జనాల కోసం తెలంగాణ బిడ్డలుగా అభివృద్ధికి సహకరించాలని మంత్రులుగా కోరుతున్నామని అన్నారు.



**ఎస్సీ వర్గీకరణ ముసాయిదా బిల్లుకు**

## తెలంగాణ కేబినెట్ ఆమోదం

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**

ఎస్సీ వర్గీకరణ ముసాయిదా బిల్లుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. న్యాయ నిపుణుల సలహాలు తీసుకుని ముసాయిదా బిల్లుకు తుది మెరుగులు దిద్దాలని, న్యాయపర చిక్కులు లేకుండా చూడాలని సూచించారు. కాగా, సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో కేబినేట్ భేటీ కొనసాగుతోంది.కాగా, మాల, మాదిగ, డక్కలి.. ఇలా తెలంగాణలో 59 ఎస్సీ కులాలు ఉన్నాయి. ఆ జాబితాలోని కులాలకు ప్రభుత్వ విద్య, ఉద్యోగాల్లో కొంత శాతం వరకు రిజర్వేషన్ ఉంటుంది. తెలంగాణలో అది 15 శాతం ఉంది. అంటే వందలో 15 ఉద్యోగాలు ఈ కులాలకు చెందిన వారికే ఇస్తారు. అయితే, ఆ జాబితాలోని కులాల మధ్య.. మిగతా 6లో..

# ఉగాది నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ

**హైదరాబాద్, తెలంగాణముచ్చట్లు :**
తెలంగాణ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల జారీపై అప్డేట్ ఇచ్చింది. ఉగాది నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అలాగే కొత్త రేషన్ కార్డు నమూనాను సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం ఖరారు చేశారు. లేత నీలి రంగులో కొత్త రేషన్ కార్డును తయారు చేయాలని సీఎం అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. రేషన్ కార్డుపై సీఎం రేవంత్ రెడ్డితోపాటు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫొటోలు ఉండే విధంగా రేషన్ కార్డు నమూనాను ఖరారు చేశారు. రేషన్ కార్డుపై క్యూఆర్ కోడ్‌ను కూడా ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే రేషన్ కార్డులు పొందిన వారికి కూడా కొత్త కార్డులు అందించనున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 80 లక్షల తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయి. వీరందరికీ కొత్త నమూనా రేషన్ కార్డులు అందించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అర్హులైన వారు కొత్త రేషన్ కార్డుల కోసం మీసేవా




కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని ప్రభుత్వం తెలిపింది. దీంతో ప్రజలు మీ సేవా కేంద్రాలకు క్యూకట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు రేషన్ కార్డు ప్రామాణికం కావడంతో...కొత్త రేషన్ కార్డులు పొందేందుకు భారీగా దరఖాస్తు చేసుకుంటున్నారుఈ ఏడాది మార్చి 30న ఉగాది పండుగ నిర్వహించుకోనున్నాం. ఆ రోజున కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టనున్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు.కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి. ప్రజావాణి, గ్రామసభలు, మీసేవ కేంద్రాల ద్వారా కొత్తగా రేషన్ కార్డు కోసం దరఖాస్తులు స్వీకరించారు. ఇప్పటి వరకు 13 లక్షల వరకు కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు వచ్చాయని అధికారులు చెబుతున్నారు. కుటుంబ సభ్యుల పేర్లు, అడ్రస్ మార్పునకు సుమారు 24 లక్షల దరఖాస్తులు వచ్చినట్టుగా అధికారులు వెల్లడించారు. అయితే చాలామంది పాత కార్డులో పేర్లు తొలగించకుండా కొత్త కార్డులకు దరఖాస్తు చేసుకుంటున్నారు. దీంతో కొత్త కార్డుల మంజూరు సమస్యగా మారిందని పౌరసరఫరాల శాఖ కీలక సూచనలు చేసింది.కొత్తగా రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకునే వారు ముందుగా వారి పాత రేషన్ కార్డులో పేరు తొలగించుకోవాలని సూచించారు. ఆ తర్వాతే మీసేవ కేంద్రంలో కొత్త వాటికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఒక ఆధార్ నంబర్ కు అనుసంధానమైన మరో కార్డుకు దరఖాస్తు చేసే అవకాశం లేదని అధికారులు తెలిపారు. కొత్త వివాహమైన మహిళలు తమ పుట్టింటి రేషన్ కార్డులో ఉన్న పేర్లు తొలగించుకుని అత్తింటి వద్ద నూతన కార్డు కోసం దరఖాస్తులు చేసుకోవా లని విజ్ఞప్తి చేస్తున్నారు.కొత్తగా పెళ్లైన మహిళలు తమ పుట్టింటి రేషన్ కార్డులో పేరును తొలగించుకునేందుకు తహసీల్దార్ కు ఒక లెటర్ రాస్తే సరిపోతుందని అధికారులు తెలిపారు. అత్తింటిలో కొత్త రేషన్ కార్డు దరఖాస్తు చేసుకునేవారు వివాహ ధ్రువీకరణ పత్రం లేదా పెళ్లి పత్రిక ను జత చేయాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ పూర్తైన ఒకటి, రెండు రోజుల్లో పాత కార్డులో పేరు తొలగిస్తారు. అనంతరం కొత్త రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకోవచ్చని పౌరసరఫరాల శాఖ అధికారులు వెల్లడించారు.

## మద్యం మత్తులో యువకుడి హత్య

సికింద్రాబాద్..
చిలకలగూడ పిఎస్ పరిధిలో నగేష్ అనే యువకుడు హత్య కు గురయ్యాడు. స్నేహితుల మధ్య జరిగిన ఘర్షణలో నగేష్ ను చెక్క కర్రతో కొట్టి నర్సింగ్ హతమార్చినట్లు పోలీసులు తెలిపారు. బుధవారం రాత్రి తరుణి సూపర్ మార్కెట్ సమీపంలో పెళ్లి ఊరేగింపు జరుగుతున్న క్రమంలో బ్యాండ్ మేళం వాయించే నలుగురు యువకులు మద్యం సేవించారు. ఉప్పరబస్తీ ప్రాంతానికి చెందిన నాగేష్, నర్సింగ్ తో పాటు మరో ఇద్దరు స్నేహితులు మద్యం సేవించిన అనంతరం వారి మధ్య ఘర్షణ చోటు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మాట మాట పెరగడంతో క్షణికావేశంలో నర్సింగ్ చెక్క కర్రతో నగేష్ పై దాడికి పాల్పడ్డాడు. నగేష్ తలకు తీవ్ర గాయాలు కావడంతో హుటాహుటిగా అతని గాంధీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఘటన స్థలికి చేరుకున్న పోలీసులు నగేష్ ను చంపిన నర్సింగ్ ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

## 10 రోజుల్లో ఎల్ఆర్ఎస్ పరిష్కారం



**హైదరాబాద్, తెలంగాణముచ్చట్లు :**
అనుమతిలేని లేఅవుట్ల క్రమబద్ధీకరణ (ఎల్ఆర్ఎస్) కోసం ఎదురుచూస్తున్న వారికి హెచ్ఎండీఏ గుడ్‌న్యూస్ చెప్పింది. దరఖాస్తులను పరిష్కరించేందుకు వేగంగా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపింది. రుసుము చెల్లించిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను కేవలం 10 రోజుల్లోనే పరిష్కరిస్తామని చెప్పింది.క్రమబద్ధీకరణ ఫీజు, ప్రో రేటా ఓపెన్ స్పేస్ రుసుమును మార్చి 31గా చెల్లించిన వారికి 25 శాతం డిస్కౌంట్ ఇస్తున్నట్లు తెలిపింది. డిస్కౌంట్ కావాలనుకున్న అర్హులు ఆలోపు అప్లై చేసుకోవాలని చెప్పింది.పలు కారణాల వల్ల అప్లికేషన్‌ను తాము తిరస్కరిస్తే ప్రాసెసింగ్ చార్జీల కింద 10 శాతం మినహాయించుకుని, మిగతా 90 శాతాన్ని దరఖాస్తుదారుడికి ఇస్తామని తెలిపింది. నిషేధిత లిస్టులోలేని భూములతో పాటు చెరువులు, కుంటలు వంటివాటికి 200 మీటర్ల పరిధిలోలేని ప్లాట్ల అప్లికేషన్లకు ఆటోమేటిక్‌గా ఫీజుకు సంబంధించిన వివరాలు వస్తాయి.వాటి పరిధిలోకి వచ్చే అప్లికేషన్లు రెవెన్యూ, నీటిపారుదల శాఖలకు పంపుతారు. ఓపెన్ స్పేస్ రుసుము కట్టకుండానే ఎల్ఆర్ఎస్‌కు అప్లై చేసుకోవచ్చు. క్రమబద్ధీకరణ ఫీజును చెల్లించొచ్చు. ఇటువంటి అప్లికేషన్లకు డిస్కౌంట్ మాత్రం రాదు. అలాగే, భవన నిర్మాణం సమయంలో ప్రొ-రేటా ఓపెన్ స్పేస్ రుసుమును చెల్లించాల్సి వస్తుంది. డిస్కౌంట్ కావాలనుకుంటే ఆ రెండు రుసుములను కలిపి చెల్లించడం మంచిది. ఇలా స్టేటస్ తెలుసుకోండి.ఎల్ఆర్ఎస్ పోర్టల్ ఓపెన్ చేయండి.సిటిజన్ లాగిన్ కింద మీ మొబైల్ నంబరు ఎంటర్ చేయండి.మీకు వచ్చే ఓటీపీ తో లాగిన్ అవ్వండి.మీ అప్లికేషన్ స్టేటస్ వస్తుంది. దరఖాస్తును తిరస్కరిస్తే కారణాలు కూడా అందులో ఉంటాయి. అప్లికేషన్ రిజెక్ట్ కాకపోతే పోర్టల్‌లో ఫీజు చెల్లించాలి. క్రమబద్ధీ కరణ ఫీజు, ఓపెన్‌స్పేస్ ఛార్జీలు కలిపి చెల్లిస్తే 25 శాతం రాయితీ వస్తుంది.



## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**
ప్రజలకు పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని సివిల్ సప్లై అధికారులు బుధవారం రాత్రి పట్టుకున్నారు. వనపర్తి జిల్లా గోపాల్పేట మండలం బుద్ధారం గ్రామానికి చెందిన శ్రీమన్ పాడు రామకృష్ణ (తండ్రి వెంకటయ్య), ఖిల్లా గణపురం మండలం సోలిపూర్ చుట్టుపక్కల తండాలో రేషన్ కార్డు లబ్ధిదారుల నుండి రేషన్ బియ్యాన్ని 10 రూపాయల చొప్పున కొనుగోలు చేసి అధిక ధరకు అమ్మాలని తన సొంత వాహనం అయిన టీఎస్ 32 టీ 3058 అశోక్ లేలాండ్ వాహనంలో రేషన్ బియ్యాన్ని సోలిపూర్ లోని సింధు ఇండస్ట్రీస్ కు తరలిస్తుండగా.. సింధు ఇండస్ట్రీస్ రైస్ మిల్లులో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఇట్టి బియ్యాన్ని భద్రత కోసం వనపర్తి స్టాక్ పాయింట్ కి తరలించారు. రేషన్ బియ్యం కొనుగోలు, అమ్మకాలు చట్ట విరుద్ధం కావడంతో.. డిప్యూటీ తాసిల్దార్ సివిల్ సప్లై పరమేష్ ఫిర్యాదు మేరకు వాహన యజమాని శ్రీమాన్ పాడు రామకృష్ణ మరియు సింధు ఇండస్ట్రీస్ రైస్ మిల్ యజమానిపైన తగు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయగా వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఖిల్లా ఘనపురం ఎస్సై సురేష్ గౌడ్ తెలిపారు.

## సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ



-మాజీ ఉపసర్పంచ్ దూసరి గోపి

**ఖమ్మం బ్యూరో,తెలంగాణ ముచ్చట్లు :**
రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సిఫార్సు మేరకు సీఎం సహాయనిధి చెక్కు మంజూరైనది చింతకాని మండలం నేరడ గ్రామానికి చెందిన పగిళ్ళపల్లి నాగమణి కి 10000 వేల రూపాయలు మంజూరైన చెక్కు గురువారం గ్రామ మాజీ ఉపసర్పంచ్ దూసరి గోపి(భగత్ సింగ్) ఆమెకు అందజేశారు ఈ కార్యక్రమంలో షేక్ దస్తగిరి మట్టా రవి పగిళ్ళపల్లి రంగయ్య పగిళ్ళపల్లి ఉప్పలయ్య పగిళ్ళపల్లి నర్సింహరావు తదితరులు పాల్గొన్నారు

## 45 రోజుల్లో రూ. 30 కోట్ల లాభం

**లక్నో, తెలంగాణ ముచ్చట్లు :**
మహాకుంభమేళా చాలా మంది రాతల్ని మార్చేసింది. ఆన్ లైన్ లో వైరల్ అయిన మోనాలిసా భోంస్లే మాత్రమే కాదు.. ఇలా బయటకు తెలియని చాలా మంది సూపర్ స్టార్లు అయ్యారు. కోట్లకు కోట్లు సంపాదించుకున్నారు. అలాంటి వారిలో ఒకరు బోటు యజమని. ఆయన నెరన్నరలో ఏకంగా ముప్పై కోట్ల రూపాయలు సంపాదించారు. ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన మహా కుంభమేళా సందర్భంగా జరిగిన భారీ ఆర్థిక కార్యకలాపాలను ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ వివరించారు. వివిధ రంగాలలో 3 లక్షల కోట్ల లావాదేవీలు జరిగాయన్నారు. పడవ నడిపే కుటుంబం ఎంత సంపాదించిందో యోగి ఆదిత్యనాథ్ వివరించారు. 130 పడవలను నిర్వహిస్తున్న ఒక కుటుంబం 45 రోజుల్లో రూ. 30 కోట్ల లాభం ఆర్జించిందని, ప్రతి పడవ రోజుకు యాభైవేలకుపైగా సంపాదించారని తెలిపారు. 45 రోజుల్ వారు 30 కోట్లు లాభం పొందారు... అంటే ప్రతి పడవ రూ. 23 లక్షలు సంపాదించిందని సీఎం తెలిపారు. మహా కుంభ్‌కు ప్రభుత్వం రూ.7,500 కోట్లు పెట్టుబడి పెట్టింది. పన్నుల రూపంలో అంత కంటే ఎక్కువగా వచ్చాయని సీఎం తెలిపారు. మహా కుంభ్ ద్వారా మౌలిక సదుపాయాలను పెద్ద ఎత్తున కల్పించామని 14 ఫ్లైఓవర్లు, తొమ్మిది అండర్‌పాస్‌లు ,12 కారిడార్లు నిర్మించామన్నారు.

# మహిళలకు బస్సులు

**నల్గొండ, తెలంగాణ ముచ్చట్లు :**
మహిళా దినోత్సవం సందర్భంగా రేవంత్ సర్కార్ మహిళలకు శుభవార్త చెప్పింది. ఉపాధి కల్పనలో భాగంగా మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులను కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ మేరకు మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులు కేటాయిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. మొదటి విడతలో 150 మండల సమాఖ్యలకు 150 ఆర్టీసీ అద్దె బస్సులు ఇవ్వనుంది. ఆ తర్వాత మిగిలిన మండల సమాఖ్యలకు 450 ఆర్టీసీ అద్దె బస్సులను కేటాయిస్తామని ప్రభుత్వం తెలిపింది. ప్రతి నెల ఒక్కో బస్సుకు అద్దె రూపంలో రూ.77,220 చెల్లించనుంది ఆర్టీసీ.బస్సుల కొనుగోలు కోసం మహిళా సంఘాలకు బ్యాంకు గ్యారంటీ ఇవ్వనుంది ప్రభుత్వం. మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ బస్సులు నడవనుండటం దేశంలో నే తొలిసారి. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్చి 8వ తేదీన హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ వేదికగా 50 బస్సులను లాంఛనంగా ప్రారంభిం చనున్నారు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్.మహిళా స్వయం సహాయక బృందాలతో బస్సులు కొనుగోలు చేయించి ఆర్టీసీకి అద్దెకు ఇచ్చేలా ఇప్పటికే ఒప్పందాలు కుదిరాయి. మొదటి విడతలో 50 అద్దె బస్సులకు సీఎం చేతుల మీదుగా జెండా ఊపి ప్రారంభించనున్నారు. మొదటి దశలో ప్రయోగాత్మకంగా



రెండు జిల్లాల్లో(మహ బూబ్ నగర్, కరీంనగర్) మహిళా సంఘాలకు ఆర్టీసీ బస్సులను కేటాయిస్తారు. మొదటి దశలో మహిళా సంఘాల ద్వారా 150 బస్సులను కొనుగోలు చేయాలని నిర్ణయించిన ప్రభుత్వం.. వాటి నిర్వహణ బాధ్యతల కోసం ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయనుంది.ఆర్టీసీ బస్సుల కొనుగోలు ఖర్చు, వచ్చే ఆదాయం, నిర్వహణ ఖర్చు మొదలైన అంశాలపై అధికారులు సమగ్ర నివేదికను రూపొందించి ప్రభుత్వానికి సమర్పించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు తుది నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా బస్సుల సంఖ్యను పెంచాలనే డిమాండ్ ఉంది. ఈ విషయంలో, మహిళా సంఘాలకు ఉపాధి కల్పించాలని, వారు కొనుగోలు చేసే బస్సులను అద్దెకు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# రియల్ వార్‌గా మారుతున్న ట్రేడ్ వార్

**ఇంటర్‌నెట్ డెస్క్, తెలంగాణ ముచ్చట్లు :**
గ్రేట్ అమెరికా మేక్ ఎగైన్ నినాదంతో అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీచేసిన డొనాల్డ్ ట్రంప్. ఇప్పుడు దేశాన్ని ఆ దిశగా మార్చేందుకు కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే ఖర్చుల తగ్గింపుపై దృష్టి పెట్టారు. మరోవైపు వివిధ దేశాల నుంచి అమెరికా దిగుమతి చేసుకునే వస్తువులపై సుంకాలను పెంచు తున్నారు. ఇప్పటికే కెనడా, మెక్సికో, చైనా దిగుమతులపై సుంకాలను 25 శాతం పెంచారు. మార్చి 4వ తేదీ నుంచి సుంకాల పెంపు అమలులోకి వచ్చింది. అయితే దీనిపై స్పందించిన చైనా డబ్ల్యూటీసీలో పిటిషన్ వేస్తామని ప్రకటించింది. కానీ, ఇప్పటి వరకు ఆదిశగా అడుగు వేయలేదు. దీంతో ట్రంప్.. మొదట సుంక 10 శాతం పెంచుతామని తెలిపారు. ఇప్పుడు దానిని రెట్టింపు చేశారు. ఈ నేపథ్యంలో అమెరికాలోని చైనా రాయబార కార్యాలయం స్పందించింది. ఈమేరకు ఎక్స్‌లో ఒక ప్రకటన విడుదల చేసింది. అమెరికా చైనాతో సమానంగా సంప్రదింపులు జరపాలని రాయబార కార్యాలయం నొక్కి చెప్పింది. “ఫెంటానిల్ సమస్యను అమెరికా నిజంగా పరిష్కరించుకోవాలనుకుంటే, ఒకరినొకరు సమానంగా చూసుకోవడం ద్వారా చైనాతో సంప్రదించడమే సరైన పని అని పేర్కొంది. అమెరికా యుద్ధాన్ని కోరుకుంటే, అది సుంకాల యుద్ధం అయినా, వాణిజ్య యుద్ధం అయి నా లేదా మరేరకమైన యుద్ధంఅయినా పోరాడటానికి సిద్ధమే' అని పోస్టులు స్పష్టం చేసింది. చైనా దిగుమతు లపై సుంకాల పెంపునకు చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఫెంటానిల్ సమస్యను తోసిపుచ్చింది. తన హక్కులు, ప్రయోజనాలను కాపాడుకోవడానికి చైనా తీసుకున్న చర్యలు చట్టబద్ధమైనవి, అవసరమెనవని మంత్రిత్వ శాఖ ప్రతినిధి పేర్కొన్నారు. అమెరికన్ ప్రజల సద్భావన దృక్పథంతో



ఫెంటానిల్ సమస్యను పరిష్కరిం చడానికి అమెరికాకు సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని చైనా తెలిపింది. కానీ, అమెరికా చైనాపై నిందలు మోపడానికి యత్నిస్తోందని ఆరోపించింది. సుంకాల పెంపుతో చైనాపై ఒత్తిడి, బ్లాక్‌మెయిల్ చేయడానికి ప్రయత్నిస్తోందని పేర్కొన్నారు. వారు తమకు సహాయం చేసినందుకు మమ్మల్ని శిక్షిస్తున్నారు. ఇది అమెరికా సమస్యను పరిష్కరించదని స్పష్టం చేసింది. అమెరికా, చైనా మధ్య మొదలైన ట్రేడ్ వార్.. రియల్ వార్‌కు దారి తీస్తుందా అన్న చర్చ జరుగుతోంది. అమెరికా చర్యలకు దీటుగా చైనా స్పందించడం చూస్తుంటే ఎక్కడా తగ్గేది లేదు అన్నట్లుగా చైనా ఉంది. ఈ నేపథ్యంలో ట్రేడ్ వార్ ఇలాగే కొనసాగితే ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై నా ప్రభావం ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు. ఇది అమెరికా వ్యతిరేక దేశాలను ఏకం చేస్తుందని అభిప్రాయపడుతున్నారు. ట్రంప్ పరిపాలన చైనా వస్తువులపై అదనంగా 10 శాతం సుంకాన్ని విధించింది, ఇప్పటికే అమలులో ఉన్న 10 శాతానికి జోడించబడింది. ఈ సుంకాలు అమల్లోకి వచ్చాయి. ఇదే అంశంపై కెనడా, మెక్సికో నుంచి దిగుమతులపై కూడా ఇలాంటి సుంకాలు వర్తింపజేయబడ్డాయి. ఈ చర్యలు వాణిజ్య ఉద్రిక్తతలను పెంచాయి, ఆర్థిక వృద్ధిని ప్రభావితం చేస్తాయి మరియు ఇప్పటికే దీర్ఘకాలిక ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కొంటున్న అమెరికన్లకు ఖర్చులను పెంచుతాయి. ఫెంటానిల్, దాని పూర్వగామి రసాయనాల ప్రవాహాన్ని అరికట్టడానికి అగ్ర మూడు యూఎస్ వాణిజ్య భాగస్వాములు తగినంతగా చేయలేదని ట్రంప్ ఆరోపించిన తర్వాత, వార్షిక వాణిజ్యంలో దాదాపు 2.2 ట్రిలియన్లకు అంతరాయం కలిగించే సుంకాలు ప్రవేశపెట్టబడ్డాయి.ఇక తన ఆరువారాల పాలనపై కాంగ్రెస్ ముందు మాట్లాడిన ట్రంప్, ఏప్రిల్ 2న మరిన్ని సుంకాలను అమలు చేస్తామని ప్రకటించారు, వాటిలో 'పరస్పర సుంకాలు' మరియు దీర్ఘకాలిక వాణిజ్య అసమతుల్యతలను పరిష్కరించడానికి ఉద్దేశించిన ఇతర నాన్?టారిఫ్ చర్యలు ఉన్నాయి. 'ఇతర దేశాలు దశాబ్దాలుగా మనపై సుంకాలను ఉపయోగిస్తున్నాయి, ఇప్పుడు మన వంతు వచ్చింది' అని ట్రంప్ అన్నారు, భారతదేశం, దక్షిణ కొరియా, యూరోపియన్ యూనియన్, చైనా, ఇతర దేశాలు అమెరికా వస్తువులపై విధించిన అధిక సుంకాలను ప్రస్తావించారు.అమెరికా సుంకాలపై చైనా ప్రతిస్పందన మరింత జాగ్రత్తగా ఉంది, కానీ దాని స్పందన తక్కువ కాదు. అమెరికా విధించిన 10% సుంకాలను చైనా 'వాణిజ్య యుద్ధంలో విజేతలు ఉండరు' అని వ్యాఖ్యానిస్తూ వ్యతిరేకించింది. చైనా ఇంకా పూర్తి స్థాయి ప్రతీకార సుంకాలను ప్రకటించలేదు, కానీ చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ ఈ సుంకాలను ప్రపంచ వాణిజ్య సంస్థలో సవాలు చేస్తామని పేర్కొంది, ఇది అంతర్జాతీయ వాణిజ్య నియమాలను ఉల్లంఘిస్తుందని ఆరోపించింది. చైనా అధికారులు 'తగిన ప్రతిచర్యలు' తీసుకుంటామని హెచ్చరించారు, ఇందులో అమెరికా ఉత్పత్తులపై సుంకాలు, ఎగుమతి నియంత్రణలు, లేదా యువాన్ (చైనా కరెన్సీ) విలువను తగ్గించడం వంటివి ఉండవచ్చు. చైనా ఈ విషయంలో ట్రంప్‌తో సంభాషణల ద్వారా ఒప్పందం కుదుర్చుకోవాలని భావిస్తున్నట్లు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు, ఎందుకంటే చైనా ఆర్థిక వ్యవస్థ ఇప్పటికే పెద్ద ఎదురుదెబ్బలను ఎదుర్కొంటోంది.ఈ ప్రతీకార సుంకాలు అమెరికా ఎగుమతులను దెబ్బతీస్తాయి, ముఖ్యంగా రిఫైన్డ్ పెట్రోలియం ఉత్పత్తులు, వ్యవసాయ ఉత్పత్తులపై ప్రభావం పడుతుంది. అమెరికాకు కెనడా అతిపెద్ద చమురు సరఫరాదారు కాబట్టి, ఇది ఇరు దేశాల ఆర్థిక వ్యవస్థలను ప్రభావితం చేస్తుంది: చైనా ప్రతీకారం ఇంకా పూర్తిగా స్పష్టంగా లేనప్పటికీ, గతంలో ట్రంప్ మొదటి పర్యాయంలో విధించిన సుంకాలకు ప్రతిగా అమెరికా వ్యవసాయ ఉత్పత్తులు (సోయాబీన్స్ వంటివి),టెక్ ఉత్పత్తులపై సుంకాలు విధించింది. ఇప్పుడు కూడా ఇలాంటి చర్యలు తీసుకోవచ్చు.అమెరికా: ఈ ప్రతీకార చర్యల వల్ల అమెరికా వినియోగ దారులకు ధరలు పెరగవచ్చు, సరఫరా గొలుసులు దెబ్బతినవచ్చు, ఆర్థిక వద్ధి మందగించవచ్చని ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నారు.

# మహిళా ఉద్యోగులకు ఫుల్ డిమాండ్



**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు :**
భారత్ జాబ్ మార్కెట్ గణనీయమైన పురోగతి కనిపిస్తున్నట్లు తాజా గణాంకాలు చెబుతున్నాయి. గత ఏడాదితో పోల్చితే 2025 లో మహిళలకు ఉద్యోగ అవకాశాలు 48% పెరిగినట్లు ఫౌండిట్ నివేదిక వెల్లడించింది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ), బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్ (బీఎఫ్ఎస్ఐ), మానుఫ్యాక్చరింగ్, హెల్త్‌కేర్ వంటి కీలక పరిశ్రమల్లో ఈ వృద్ధి కనిపిస్తున్నట్లు పేర్కొంది. అంతేకాకుండా ప్రస్తుతం వస్తున్న కొత్త టెక్నాలజీలో నిష్ణాతులైన వారికి జాబ్ మార్కెట్లో విపరీతమైన డిమాండ్ కూడా ఉంది. ఇవన్నీ మహిళకు ఎక్కువ ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తున్నట్లు ఫౌండిట్ ఎఖ-మార్కెటింగ్ అనుపమ భీమ్రాజ్కా అంటున్నారు. ఆఫీస్ నుంచి చేసే ఉద్యోగాల్లో 55 శాతం పెరుగుదల గమనించాం. ఇది యజమాని ప్రాధాన్యతలలో మార్పును సూచిస్తుంది. జీతం సమానత్వం, అభివృద్ధి చెందుతున్న పని-మోడ్ ప్రాధాన్యతలు వంటి రంగాలలో సవాళ్లు కొనసాగుతున్నప్పటికీ.. 2025లో మహిళల శ్రామిక శక్తి భాగస్వామ్యం ప్రోత్సాహకరంగా ఉందని ఆమె అన్నారు. 2025లో మహిళా ఫ్రెషర్స్ కి ఉద్యోగాలు ఇచ్చేందుకు కంపెనీలు సిద్ధంగా ఉన్నట్లు ఫౌండిట్ నివేదిక చెబుతుంది. 0 నుంచి 3 ఏళ్ల అనుభవం ఉన్న మహిళలకు 53 శాతం ఉద్యోగ అవకాశాలు, 4 నుంచి 6 యేళ్ల అనుభవం ఉన్నవారికి 32 శాతం ఉద్యోగ అవకాశాలు.. ఇలా అనుభవ స్థాయిలు పెరిగేకొద్దీ ప్రాతినిధ్యం తగ్గుతుంది. ఇక 7 నుంచి 10 యేళ్ల అనుభవం ఉన్నవారికి 11 శాతం, 11 నుంచి 15 యేళ్ల అనుభవం ఉన్న వారికి 2 శాతం, 15 కంటే ఎక్కువ యేళ్ల అనుభవం ఉన్నవారికి కేవలం 1శాతం మాత్రమే ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయి. మొత్తంగా ఫ్రెషర్స్‌కి ఈ ఏడాది బాగా కలిసివచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా ఐటీ, హ్యూమన్ రిసోర్సెస్ (హెచ్ఆర్, మార్కెటింగ్‌లో మొత్తం ఉద్యోగాల్లో మహిళలకు దాదాపు 25 శాతం డిమాండ్ ఉంది.వైట్-కాలర్ వర్క్‌ఫోర్స్‌లో ఐటీలో అత్యధికంగా 23శాతం, ఆ తర్వాత బీఎఫ్ఎస్ఐలో 11శాతం,

విద్యలో 6శాతం మహిళలు యజమానులుగా కొనసాగుతున్నారు. రంగాల వారీగా పోల్చి చూస్తే ఐటీ/కంప్యూటర్లు-సాఫ్ట్‌వేర్ రంగాల్లో మహిళలు యజమానులుగా కొనసాగుతున్నప్పటికీ దీని వాటా ఫిబ్రవరి 2024లో 36శాతం ఉంటే ఫిబ్రవరి 2025లో 34శాతం కి స్వల్పంగా తగ్గింది. ఇక మహిళా నియామకాలు, సిబ్బంది ఉద్యోగాల్లో 24శాతం నుంచి 20శాతంకి, బీఎఫ్ఎస్ఐ 23శాతం నుంచి 21శాతంకి తగ్గాయి. అయితే అడ్వర్‌టైజ్‌మెంట్లు, మార్కెట్ రీసెర్చ్, పబ్లిక్ రిలేషన్స్, ఈవెంట్స్ రంగాల్లో మాత్రం మహిళల భాగస్వామ్యం 8శాతం నుంచి 11శాతంకి పెరిగాయి. అలాగే ఇంజనీరింగ్, ఉత్పత్తి రంగాల్లో కూడా 6శాతం నుంచి 8శాతంకి పెరిగాయి. అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానా లలో మహిళల భాగస్వామ్యం పెరగడం మరొక ముఖ్యమైన ధోరణి. ప్రస్తుతం 26శాతం మంది మహిళలు ఎఐ, సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి స్పెషల్ టెక్నాలజీ విభాగాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. అలాగే దేశంలో ప్రధాన మెట్రోపాలిటన్ నగరాలు (టైర్ 1) వెలుపల మహిళా నిపుణుల సంఖ్య పెరుగుతోంది. నివేదిక ప్రకారం.. 2025లో టైర్ 1 నగరాల్లో మహిళలు ఉద్యోగాలలో 41శాతం ఉంటే.. నాసిక్, సూరత్, కోయం బత్తూర్, జైపూర్ వంటి టైర్ 2, టైర్-3 నగరాల్లో 59% ఉన్నారు. ఇది కంపెనీల నియామక వ్యూహాలలో మార్పును సూచిస్తుంది.

# వ్యూహాల్లో కిషన్.. మండలి ఎన్నికల్లో స్వీప్..!



**హైదరాబాద్, తెలంగాణముచ్చట్లు :**
ఎవరైనా గట్టిగా కొడతారు.. లేకపోతే గురి చూసి కొడతారు.. ఈయనేంట్రా పద్దతిగా అంటు కట్టినట్లుగా కొట్టాడు" అని ఓ సినిమాలో డైలాగ్ ఉంటుంది. ఇది ప్రస్తుత తెలంగాణ రాజకీయాలలో తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి సరిగ్గా సరిపోతుంది. తెలంగాణలో జరిగిన మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు బీజేపీ గెల్చుకుంది. అభ్యర్థుల ఎంపిక నుంచి.. పోలింగ్‌లో ఓట్లు వేయించుకునే వ్యూహం వరకూ తనదైన వ్యూహాలతో నడిపించిన కిషన్ రెడ్డి సైలెంట్ గా కాంగ్రెస్ పార్టీని చావు దెబ్బకొట్టారు. అధికారంలో ఉన్న పార్టీ నుంచి పట్టభద్రుల ఎమ్మెల్సీని గెలుచుకోవడం అంటే చిన్న విషయం కాదు. కానీ ఉత్తర తెలంగాణలోని నాలుగు జిల్లాల్లో బీజేపీని బలోపేతం చేయడమే కాదు... సానుభూతి పరుల్ని ఓటర్లుగా మార్చే వ్యూహంలో కిషన్ రెడ్డి తనదైన నాయకత్వాన్ని చూపించారు. తెలంగాణలో బీజేపీకి ప్రజల మద్దతు పూర్తి స్థాయిలో లభిస్తోందని దాన్ని ఓట్లుగా మార్చుకునే మెకానిజాన్ని కిషన్ రెడ్డి ఓ ప్లాన్ ప్రకారం ఏర్పాటు చేసుకుంటూ పోయారు. ఎమ్మెల్సీ ఎన్నికలు వస్తాయని తెలిసిన వెంటనే.. కార్యాచరణ ప్రారంభించారు. పట్టభద్రుల నియోజకవర్గం నాలుగు ఉత్తర తెలంగాణ ఉమ్మడి జిల్లాల్లో ఉంటుంది. అంటే టీచర్స్ నియోజవర్గాలు రెండింటిని కలుపుకుంటే 13 జిల్లా, 42 అసెంబ్లీ స్థానాలు, 270 మండలాలు, ఆరు లోక్ సభ నియోజకవర్గాల పరిధిలో ఈ ఎన్నికలు జరిగాయి. అన్ని చోట్లా ప్రతి గ్రాడ్యుయేట్, టీచర్ ఓటర్‌ను చేరేలా పకడ్బందీ ప్రచార ప్రణాళికను .. ప్రతి ఒక్క ఓటర్‌ను మూడు, నాలుగు సార్లు కలిసేలా ఓ వ్యవస్థను ఏర్పాటు చేసి కిషన్ రెడ్డి ప్రచారం చేశారు. ఈ వ్యూహాన్ని కాంగ్రెస్ అర్థం చేసుకోలేక పోయింది.. ఛేధించలేక పోయిందని.. ఫలితాలను బట్టి అర్థమవుతోంది. టీచర్స్ నియోజక వర్గంలో తొలి ప్రాధాన్యత ఓట్లతోనే కొమురయ్య గెలిచారు. పట్టభద్రుల నియోజకవర్గంలో అత్యంత హోరాహోరీగా జరిగినా ఓట్లు చీల్చే వ్యూహాలను కాంగ్రెస్ పార్టీ పాటించినా బీజేపీ విజయాన్ని ఆపలేకపోయారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు మరోసారి తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన కిషన్ రెడ్డికి .. ఆ ఎన్నికలను ఎదుర్కొనే విషయంలో సమ యం సరిపోలేదు. ఓ వైపు కేంద్ర మంత్రిగా ఈశాన్య రాష్ట్రాల గురించి పట్టించుకుంటూనే తెలంగాణలో ఎన్నికలు ఎదుర్కోవాల్సి వచ్చింది. అయిపప్పటికీ.. పార్టీ ఒక్క అసెంబ్లీ స్థానం నుంచి ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు చేరింది. ఓటు బ్యాంక్ 14 శాతానికి చేరింది. అంతకు ముందు ఈ ఓటు బ్యాంక్ ఆరు శాతం వరకే ఉండేది. ఈ ఉత్సాహంతో కిషన్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికలపై గురి పెట్టారు. ఐదు నెలల్లోనే పార్టీని ఆయన బలోపేతం చేశారు. మోదీ చరిష్మాను ఉపయోగించుకుని .. లోక్ సభ ఎన్నికల్లో గరిష్టంగా సీట్లు తీసుకురావడంలో సక్సెస్ అయ్యారు. ఎనిమిది పార్లమెంట్ సీట్లలో బీజేపీ తిరుగులేని విజయం సాధించింది. రెండు, మూడు చోట్ల మినహా అన్ని చోట్ల రెండో స్థానంలో నిలిచింది. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఓటు బ్యాంక్ 35 శాతానికి పెరిగింది. అంటే అధికార కాంగ్రెస్ పార్టీతో సమానంగా ఉంది. లోక్ సభ ఎన్నికల్లో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా వచ్చిన మెజార్టీలు చూస్తే.. 40 స్థానాల్లో బీజేపీ ఆధిక్యం లభించింది. ఆ తర్వాత ఇక వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం లేకుండా పోయింది. భారతీయ జనతా పార్టీలో కింది స్థాయి నుంచి ఎదిగిన నేత కిషన్ రెడ్డి. ఆయనకు పార్టీ భావజాలంపై, విధానాలపై పూర్తి స్థాయిలో అవగాహన ఉంటుంది. ఏ మాత్రం పార్టీ లైన్ దాటరు. ఇప్పటి వరకూ ఆయన వివాదాస్పదంగా చేసిన ఒక్క ప్రకటన ఉండదు. అలాగని పార్టీ విధానాలను బలంగా చెప్పలేదన్న అభిప్రాయం కూడా ఉండదు. బీజేపీ ఐడియాలజీని ఎంత బలంగా చెబుతారంటే..ఆయన మాటల్ని ఎవరూ వివాదాస్పదం చేయలేరు. అలాంటి రాజకీయంతోనే బీజేపీని బలోపేతం చేస్తూ వస్తున్నారు. ఇతర నేతలపై పరుషంగా మాట్లాడితేనో.. తిట్లందుకుంటేనో వార్తల్లో ఉంటామని.. దాని వల్ల పార్టీకి నష్టం జరుగుతుంది. అందుకే ఎప్పుడు అలాంటి రాజకీయం చేయరు. కానీ రాజకీయంగా ఎప్పుడూ పార్టీ విధానాలు, భావజాలం విషయంలో రాజీపడరు. తెలంగాణ బీజేపీకి అలాంటి పునాదులు వేసిన కిషన్ రెడ్డి .. ఇప్పుడు విజయాల పరంపరలోనూ కీలక పాత్ర పోషిస్తున్నారు. తెలంగాణలో పార్టీని బలోపేతం చేయడంలో కిషన్ రెడ్డి స్టైల్ ను జాతీయ నాయకత్వాన్ని కూడా ఆకర్షించింది. అందుకే పార్టీ పరంగా అయినా పాలన పరంగా అయినా కీలకమైన బాధ్యతల్ని అప్పగిస్తూ వస్తున్నారు. మొదటగా కేంద్ర సహాయ మంత్రిగా ప్రమాణ చేశారు కానీ కొద్ది కాలానికే ఆయనకు కేబినెట్ మంత్రిగా ప్రమోషన్ లభించింది. ఐదుగురు సహాయ మంత్రులు కిషన్ రెడ్డి శాఖలను చూసేందుకు ఉండేవారు. వెంటనే మరోసారి మోదీ కేబినెట్‌లో చోటు దక్కించుకున్నారు. కిషన్ రెడ్డి పనితీరుపై నమ్మకంతోనే కేంద్రమంత్రిగా ఉంటూనే తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా కూడా కొనసాగించారు. మా మూలుగా అయితే కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే.. పార్టీ పరమైన బాధ్యతల నుంచి విముక్తి చేస్తారు. రెండింటికి న్యాయం చేయలేరని అనుకుంటారు. కానీ కిషన్ రెడ్డి పనితీరుపై కేంద్ర పెద్దలకు ఉన్న నమ్మకం వల్ల ఆయనను కొనసాగించారు. గతంలో అమిత్ షా మాత్రమే జాతీయ అధ్యక్షుడిగా, కేంద్ర మంత్రిగా కొనసాగారు. ప్రధాని మోదీతో కలిసి కింది స్థాయి నుంచి కలిసి పని చేశారు కిషన్ రెడ్డి. ఆయన నిజాయితీ, కష్టపడే తర్వాత మోదీకి బాగా తెలుసు. జాతీయ నాయకత్వం మద్దతుతో కిషన్ రెడ్డి తెలంగాణలో బీజేపీని బలోపేతం చేస్తున్నారు. కిషన్ రెడ్డి దశాబ్దాల రాజకీయంలో అధికారంలో పదవులు చేపట్టింది చాలా తక్కువ. పార్టీ కార్యకర్త, పార్టీ నేతగానే ఎక్కువగా పని చేస్తూ వచ్చారు. తెలంగాణలో పార్టీ బలోపేతం వెనుక కిషన్ రెడ్డి వేసిన పునాదులే కీలకం. ఇప్పుడు ఆయనే తెలంగాణలో బీజేపీని అజేయశక్తిగా మారుస్తున్నారు. ఇప్పటికిప్పుడు అసెంబ్లీ ఎన్నికలు జరిగితే.. బీజేపీదే విజయం అన్నంతగా తెచ్చారు. ఇప్పుడు బీజేపీ ఎదురుచూస్తోంది.. పోరాడుతోంది.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో విజయం కోసమే. ఈ విజయం వెనుక కిషన్ రెడ్డి ముద్ర చాలా బలంగా కనిపిస్తుంది. అందులో సందేహం ఉండదు.

**మొదటి నుంచి కనిపించిన పోటీ**

భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించింది. ఉత్తర తెలంగాణ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించారు. రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపుతో అంజిరెడ్డి విజయం ఖరారైంది. అంజిరెడ్డికి 78,635 ఓట్లు రాగా.. కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి 73,644 ఓట్లు వచ్చాయి. బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు 63,404 ఓట్లు పడ్డాయి. అంజిరెడ్డి విజయం ఖరారు కావడంతో కౌంటింగ్ హాలు నుంచి నరేందర్ రెడ్డి వెళ్లిపోయారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి చివరి వరకూ గట్టిగా పోరాడారు. కౌంటింగ్ ఉత్కంఠగా సాగింది. మొదట్లో అంజిరెడ్డి ముందంజలో ఉన్నారు. కొన్ని రౌండ్లలో కాంగ్రెస్ అభ్యర్థికి మెజార్టీ ఓట్లు వచ్చాయి. తర్వాత మళ్లీ అంజిరెడ్డి ముందుకు వచ్చారు.బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ కూడా బలమైన పోటీ ఇచ్చారు. నామినేషన్లు పూర్తయ్యే నాటికి కాంగ్రెస్, బీజేపీ క్యాండిడేట్ల మధ్యే పోటీ ఉంటుందని అనుకున్నా.. ప్రసన్న హరికృష్ణ అనూహ్యంగా మిగతా ఇద్దరు క్యాండిడేట్లకు ప్రధాన ప్రత్యర్థిగా మారారు. రాష్ట్రంలో బీసీ నినాదం బలపడుతుండడం, చివరి రెండు రోజుల్లో బీఆర్ఎస్ లీడర్లు హరికృష్ణ కోసం పని చేయడంతో రేసులోకి వచ్చారు. నిజానికి ప్రసన్న హరికృష్ణ కాంగ్రెస్ తరపున పోటీ చేసేందుకు ప్రయత్నించినా అవకాశం రాలేదు. ఆ తర్వాత బీఆర్ఎస్ తరపున పోటీ చేయాలని కూడా ప్లాన్ చేశారు. అది కూడా వర్కౌట్ కాలేదు. దీంతో బీఎస్పీ తరఫున బరిలోకి దిగారు. కాంపిటీటివ్ బుక్స్ రచయితగా పేరున్న వ్యక్తి కావడంతో.. గ్రాడ్యుయేట్లకు అందులోనూ ప్రధానంగా నిరుద్యోగులకు ఆయన బాగా కనెక్ట్ అయ్యారు. చివరి నిమిషంలో బీఆర్ఎస్ పరోక్ష మద్దతు కూడా కలిసొచ్చినట్లయింది. కానీ ఆయన మూడో స్థానానికే పరిమితమయ్యారు. విజయం సాధించిన బీజేపీ విస్తృతంగా ప్రచారం చేసింది. కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌తో పాటు ముగ్గురు ఎంపీలు, ఏడుగురు ఎమ్మెల్యేలు చేసిన ప్రచారం చేశారు. ఉత్తర తెలంగాణలో పెరిగిన బలం, నిరుద్యోగులు, ఉద్యోగుల్లో బీజేపీ పట్ల సానుకూల ధోరణి ఆ పార్టీ అభ్యర్థి విజయానికి దోహదపడ్డాయి.



# పాలిటెక్నిక్ విద్యార్థులకు ఫీజుల భారం తగ్గించాలి

**కరీంనగర్ జిల్లా, తెలంగాణ ముచ్చట్లు :**
జిల్లాలోని జ్యోతిష్మతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్సెస్ కళాశాలలో ఫ్రీ సీటు పొందిన పాలిటెక్నిక్ విద్యార్థుల నుండి అక్రమంగా ఫీజులు వసూలు చేస్తుంది.విద్యార్థులు, తల్లి దండ్రులు కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అరవింద్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి యుగేందర్ , ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ జిల్లాలోని జ్యోతిష్మతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్సెస్ కళాశాలలో ఫ్రీ సీటు పొందిన ఇంజనీరింగ్ విద్యార్థుల నుంచి అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్నది. కళాశాలలో అడ్మిషన్ తీసుకున్న సమయంలో ఎలాంటి ఫీజులు లేవని, ఫీజు రీయింబర్స్మెంట్ వర్తిస్తుందని చెప్పి, తీరా జాయిన్ అయ్యాక మెరిట్, ఫ్రీ సీటు పొందిన విద్యార్థుల నుంచి అక్రమంగా కళాశాల యాజమాన్యం ఫీజులు వసూలు చేస్తున్నది. మెరిట్ విద్యార్థులు ఫ్రీ సాధించి జ్యోతిష్మతిలో చేరితే ఫీజుల గురించి ఒత్తిడి చేస్తుండడంతో, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఒత్తిడికి గురవుతున్నారు.కావునపై విషయంలో విచారణ జరిపించి జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేయవద్దని, విద్యార్థులకు న్యాయం చేయగలరని వారు డిమాండ్ చేశారు. అదనపు భారం విద్యార్థులపై యజమాన్యం మోపకూడదు విద్యార్థులకు ఎలాంటి ఫీజులు వసూలు చేయకూడదు అని వారిని ఫీజులు కడితేనే మిడ్ ఎగ్జామ్‌కి అనుమతి చేస్తాం అని విద్యార్థులను ఆందోళనకు గురి చేస్తున్నారు కావున ఇప్పటికైనా యాజమాన్యం విద్యార్థులకు న్యాయం చేయాలని వారు కోరారు ,అదే విధంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న పాలిటెక్నిక్ కళాశాలల్లో ఇదే పరిస్థితి నెలకొంది కావున కలెక్టర్ స్పందించాలని కోరారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బాధితుడు రమేష్



# బిఆర్ఎస్ దళిత నాయకున్ని చితకబాదినా ధర్మసాగర్ సీఐ,ఎస్సై

- సీఐ,ఎస్సైని సస్పెండ్ చేయాలంటూ మాజీ ఎమ్మెల్యే రాజయ్య డిమాండ్
- పై అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలంటూ బాధితుడి వేడుకలు
- బాధితుడి ఇంటికెళ్లి పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య

**ధర్మసాగర్, తెలంగాణ ముచ్చట్లు :**
స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి వ్యతిరేఖంగా సోషల్ మీడియాలో పోస్టు పెట్టానని తనను,తన కుటుంబాన్ని కించపరుస్తూ మాట్లాడారని,అసభ్య పదజాలంతో తిట్టి,తనను చితకబాదరని మండలంలోని జానకీపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ దళిత నాయకుడు కుర్సపల్లి రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు.పై అధికారులు స్పందించి,జరిగిన సంఘటనపై విచారణ జరిపి తనకు న్యాయం చేయాలనీ రమేష్ కోరారు.ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య గురువారం జానకీపురం వెళ్లి బాధితుడు కుర్సపల్లి రమేష్‌ని పరామర్శించారు.అనంతరం కుర్సపల్లి రమేష్‌తో కలిసి ధర్మసాగర్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ.. కడియం శ్రీహరి కుట్రలో భాగంగానే ధర్మసాగర్ సీఐ,ఎస్సైలు కుర్సపల్లి రమేష్‌పై అక్రమ కేసులు పెట్టి,విచక్షణ రహితంగా దుర్భాషలాడుతూ.. కొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు.బిఆర్ఎస్ నాయకులపై, కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారని రాజయ్య ఆరోపించారు. ధర్మసాగర్ పోలీసుల తీరును ఖండిస్తూ, బాధితుడికి న్యాయం జరిగేలా వెంటనే సీఐ, ఎస్సైలను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. పోలీసుల వైఖరిని పై అధికారులు తీవ్రంగా పరిగణించి, బాధితుడికి న్యాయం చేయాలని కోరారు.కుర్సపల్లి రమేష్ మాట్లాడుతూ.. స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టిన తర్వాత తనపై కక్ష సాధనకు ప్రయత్నించారని, పోలీసులను వాడుకుని తనను చిత్రహింసలు పెట్టారని ఆరోపించారు. తనను అవమానించడంతో పాటు అక్రమంగా కేసులు బనాయించారని వాపోయారు.ఈ ఘటనపై అధికారుల విచారణ జరిపి, బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు. స్థానికంగా ఈ సంఘటన తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# జీవో నెంబర్ 60 ప్రకారం జీతం 22 వేల 750లు చెల్లించాలి



**ఎంజీఎం, తెలంగాణ ముచ్చట్లు :**
నేషనల్ హెల్త్ మిషన్‌లో ఆల్ డేటా ఎంట్రీ ఆపరేటర్స్‌గా పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు అతి తక్కువ జీతాలు చెల్లించటంని, డిగ్రీలు పాసై ఉద్యోగ అర్హత పొంది డిస్టిక్ సెలక్షన్ కమిటీ ద్వారా ఎన్నిక అయినటువంటి డేటా ఎంట్రీ ఆపరేటర్లకు జీవో నెంబర్ 60 ప్రకారం రూపాయల 22750/- జీతం రావలసి ఉండగా వారికి కేవలం 15 వేల జీతం మాత్రమే చెల్లించటం ఎన్ హెచ్ ఎం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ విమర్శించారు.నేడు ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటియుసి) ఆధ్వర్యంలో డేటా ఎంట్రీ ఆపరేటర్ల ధర్నా కోఠిలోని ఎన్ హెచ్ ఎం డైరెక్టర్ కార్యాలయం ముందు జరిగింది. ఈ సందర్భంగా రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ... పి.హెచ్.సి.లో ఉదయం నుండి సాయంత్రం వరకు ఉండి అన్ని ఆన్లైన్ల వర్కులను చేయటం జరుగుతుందని గత అనేక సంవత్సరాలుగా ఉద్యోగాలు నిర్వహిస్తున్న గతంలో జీవో నెంబర్ 510లో గత ప్రభుత్వం అన్యాయం చేసింది అని ప్రస్తుత ప్రభుత్వమైన కనీస వేతనాల జీవో అయినటువంటి 60 ని అమలు చేసి ఉద్యోగులకు న్యాయం చేయాలని వారు తెలియజేశారు.ఈ స్కీములో కొద్ది మంది ఉద్యోగులకు గతంలో అన్యాయం జరిగింది అని అనేక సందర్భాలలో అధికారులకు విజ్ఞప్తులు చేస్తున్నప్పటికీ వారి జీతాల పెంపుదలకు చర్యలు తీసుకోకపోవడం అన్యాయమని ఉన్నత విద్య చదివినటువంటి డీఈవోలు కేవలం 15 వేల రూపాయలకు ఉద్యోగం చేయడం ఎంతవరకు సమంజసం అధికారులే ఆలోచించాలి అని వారు పేర్కొన్నారు. అనంతరం యూని యన్ ప్రతినిధులు నేషనల్ హెల్త్ మిషన్ డైరెక్టర్ ఆర్.వీ.కర్ణన్‌ని కలిసి ఉద్యోగుల సమస్యలపై విచారించి వీరి జీతాల పెంపుదలకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా వారిని కోరడం జరిగింది. ఈ సందర్భంగా డైరెక్టర్ ఆర్.వి కర్ణన్ స్పందిస్తూ... జీవో నెంబర్ 60 ప్రకారం జీతం ఇచ్చే విధంగా ప్రభుత్వానికి ఫైల్ పంపిస్తానని యూనియన్ ప్రతినిధులకు హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సారంగుల బాలసుబ్రమణ్యం, డాటా ఎంట్రీ ఆపరేటర్లు రాష్ట్ర నాయకులు బత్తుల రాఘవేంద్ర, అఖిల్ గౌడ్, వంగ స్వాతి, ప్రవీణ్, శ్రీదేవి, సౌజన్య, శ్రీకాంత్, ఇమ్రాన్, సౌమిత్రి, ప్రవీణ, సిద్దు, గౌతమి, సునీత, నాగార్జున, రాజశేఖర్, అనిత కళ్యాణి పాల్గొన్నారు.



## కాంగ్రెస్, బిఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలకు
# చరమగీతం పాడిన మేధావులు

**పెద్దపల్లి - తెలంగాణ ముచ్చట్లు :**
కాంగ్రెస్, బిఅర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలకు మేదావులు చరమ గీతం పాడారని బిజెపీ జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు పెంజర్ల రాకేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ విజయోత్సవ ర్యాలీ పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని స్థానిక వెంకటేశ్వర స్వామి దేవస్థానం నుండి కమాన్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించగ, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.కాంగ్రెస్ టిఆర్ఎస్ కుమ్మకు రాజకీయాలకు మేధావి వర్గం చరమ గీతం పాడారని తెలిపారు. గెలుపు కోసం కష్టపడ్డ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు , ఇదే స్ఫూర్తితో జిల్లా లోని స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టే ముక్కల సురేష్ రెడ్డి , రామగుండం అసెంబ్లీ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి, మండల అధ్యక్షులు వేల్పుల రమేష్ కొప్పుల మహేష్, కూకట్ల నాగరాజు, కందుల శ్రీనివాస్ , బిజేపి నాయకులు పల్లె సదానందం , కావేటి రాజగోపాల్ , బెజ్జంకి దిలీప్ ,నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సర్జరీ విజయవంతం చేసిన
# వైద్య బృందానికి అభినందనలు





**పెద్దపల్లి- తెలంగాణ ముచ్చట్లు :**
సిజెరియను సెక్షన్ సర్జరీని విజయవంతంగా జిల్లా ఆసుపత్రిలో నిర్వహించినందుకు గాను వైద్య బృందాన్ని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందిస్తూ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. కాటారం మండలానికి చెందిన సంధ్య నెలలు నిండిన గర్భిణీ, ఆమెకు ప్లేట్ లెట్స్ 74 వేలు మాత్రమే ఉండడం గమనించిన వైద్యులు సకాలంలో స్పందించి పేషంట్ బంధువులకు కౌన్సిలింగ్ నిర్వహించి కావాల్సిన జాగ్రత్తలతో గురువారం సిజీరియన్ సెక్షన్ ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించారు. ఈ శస్త్ర చికిత్సను విజయవంతగా నిర్వహించిన డాక్టర్ అనసూయ ,డాక్టర్ రామం, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ డాక్టర్ల బృందాన్ని, ఆసుపత్రి సిబ్బందిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేకంగా అభినందించారు. దంత వైద్య దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ప్రజలకు సేవలు అందిస్తున్న దంత వైద్యులు డాక్టర్ విజయ్ , డాక్టర్ సుస్మిత, సీనియర్ డాక్టర్లు, ఆర్.ఎం.ఓ లకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఆసుపత్రిలో మాతా శిశు ఆసుపత్రిలో వివిధ రకాల స్పెషలిస్ట్ సేవలు, శస్త్ర చికిత్సలు విజయవంతంగా జరుగుతున్నాయని, జిల్లా ఆసుపత్రిలో దంత వైద్య సేవలు ప్రజలకు చెరువులో ఉన్నాయని, అవసరమైన ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## కేంద్ర మంత్రి జైశంకర్‌పై
# దాడికి యత్నం

**లండన్, తెలంగాణ ముచ్చట్లు :**
భారత విదేశీ వ్యవహారాల శాఖా మంత్రి జై శంకర్ పై దాడి యత్నం జరిగింది. లండన్ లో అయన కారు దగ్గరకు వచ్చిన యువకుడు దాడికి ప్రయత్నించాడు. ఇది ఖలిస్థానీ మూకల దుశ్చర్య అని అనుమానిస్తున్నారు. దాడికి దిగిన ఆగంతకుడు భారత జెండాను అవమానించేలా ప్రవర్తించాడు. లండన్ పోలీసులు వెంటనే అప్రమత్తమై వెంటనే యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. భద్రతా లోపం కారణంగా ఈ ఘటన జరిగినట్లు సమాచారం. అంతకుముందు కేంద్ర మంత్రి పాల్గోన్న కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు కొంతమంది చేరుకుని నినాదాలు చేసారు.

# కనీస వేతనం నెలకు రూ.26 వేలుగా నిర్ణయించాలని సిఐటియూ ధర్నా.



**పెద్దపల్లి - తెలంగాణ ముచ్చట్లు :**
పెరుగుతున్న నిత్యావసర సరుకుల, వస్తువుల ధరలకు అనుగుణంగా కనీస వేతనం నెలకు 26,000 నిర్ణయించాలని సిఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వేల్పుల కుమార స్వామి, ఎర్రవల్లి ముత్యం రావు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా కలెక్టరేట్ వద్ద సిఐటియూ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. అనంతరం వేల్పుల కుమారస్వామి, ఎరవెల్లి ముత్యం రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 73 షెడ్యూల్డ్ ఎంప్లాయ్మెంట్లలో కనీస వేతనాల డ్రాఫ్ట్ జిఓలను 2024 జనవరి 29న విడుదల చేసిందని, ఉన్న కరువు భత్యం (విడిఏ)ను ప్రస్తుతం పొందుతున్న బేసిక్ వేతనంలో కల్పారే తప్ప కొత్త డ్రాఫ్ జిఓలలో ఒక్క పైసా పెంచలేదని, ప్రభుత్వం విడుదల చేసిన డ్రాఫ్ట్ జిఓలను సవరించాలని, కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలుగా నిర్ణయించి అమలు చేయా లని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఐదు సంవత్సరాలకు ఒక సారి సవరించాల్సిన జిఓల కాల వ్యవధి ముగిసి 12 నుంచి 18 సంవత్సరాల కాలం గడిచినా సవరించ లేదని అన్నారు. దీంతో రాష్ట్రంలో కోటి 20 లక్షల మంది కార్మికులు, పెద్దపల్లి జిల్లాలోని సింగరేణి, ఎన్టీపీసీ, రైస్ మిల్, రైల్వే, మున్సిపల్, గ్రామపంచాయతీ, ట్రాన్స్ పోర్ట్, బిల్డింగ్, ఆర్ఎఫ్సిఎల్, బసంత నగర్, తదితర రంగాల్లో పనిచేస్తున్న వేలాది మంది కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. చివరి సారిగా బిఆర్ఎస్ ప్రభుత్వం 2021లో ఐదు రంగాలకు రూ. 18,019/- గా సవరించి 5 జిఓలను విడుదల చేసి గెజిట్లో ముద్రించకుండా తొక్కిపెట్టి అమలు చేయలేదు. ప్రస్తుత ప్రభుత్వం అంత కంటే తగ్గించి డ్రాఫ్ట్ జిఓలను విడుదల చేయడం అన్యాయమని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం , నేటి కాంగ్రెస్ ప్రభుత్వం రెండు కూడా పారిశ్రామిక యజమానుల లాభాలను పెంచడం కోసం మాత్రమే కార్మికుల వేతనాలు పెంచడం లేదని,.కనీస వేతనాల సలహా మండలిలో కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడే సిఐటియూతో పాటు కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలకు కూడా ప్రాతినిధ్యం కల్పించలేదని అన్నారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన తప్పును సరిదిద్దుకొని రాబోయే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో కనీస వేతనం నెలకు 26 వేలుగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్రంలోని కార్మిక సంఘాలను, కార్మికులను ఐక్యం చేసి సమర శీల పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం కలెక్టరేట్ ఎచ శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్, బిక్షపతి,జిల్లా సహాయ కార్యదర్శులు ఎం,రామాచారి, సిపెల్లి రవీందర్, తాండ్ర అంజయ్య, సిహెచ్, అరవింద్,వివిధ సంఘాల నాయకులు ఎన్, శంకర్, జి, లక్ష్మారెడ్డి, బ్రహ్మాచారి, మహేందర్, ఎండి కాజా , లక్ష్మీనారాయణ, ఉపేందర్, బొంకూరి సాగర్, మల్లేష్, తిరుపతి,మహేష్, గట్టయ్య, చందు, సురేష్, అంబాల లక్ష్మణ్, శ్రీనివాస్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యువ ఉత్సవ్-2025 పోటీలు












**హనుమకొండ, తెలంగాణ ముచ్చట్లు :**
పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల ,హనుమకొండలో నెహ్రూ యువ కేంద్రం,వరంగల్ వారి ఆధ్వర్యంలో యువ ఉత్సవ్ -2025 జిల్లాస్థాయి యువజనోత్సవ కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రతిభా పాటవ పోటీలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్య క్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి వహించి మాట్లాడుతూ యువతలో దాగి ఉన్న సృజనాత్మకతను ప్రదర్శించడానికి ఈ పోటీలు ఎంతగానో ఉపయోగపడు తాయని అన్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎ. శ్రీనివాస్ జిల్లా ట్రెజరీ ఆఫీసర్ మాట్లాడుతూ యువ ఉత్సవ్ కార్యక్రమంయువత ప్రతిభకు తార్కాణంగా నిలుస్తున్న దనీ, నృత్యం, కవితారచన,వక్తృత్వ పోటీలు మొదలయిన ప్రతిభా పాటవ పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటున్నందుకు వారందరినీ అభినందిస్తున్నాననీ అన్నారు.కార్యక్రమంలోగౌరవ అతిథు లుగా కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎన్. రాజన్న , ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ ఎస్.శ్రీధర్,నెహ్రూ యువకేంద్రం సూపరింటెండెంట్ బి.దేవిలాల్, జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి.శ్రీకాంత్, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎస్.శ్రీనివాస్ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దే శించి ప్రసంగించి యువ తను చైతన్య పరిచారు. యువజానోత్స వాలలో భాగంగా జిల్లాలోని యువతీ యువకులకు యంగ్ రైటర్స్,యంగ్ ఆర్టిస్ట్ ,ఫోటోగ్రఫీ ,ఉపన్యాసం ,జానపద నృత్యం( గ్రూప్), సైన్స్ ఎగ్జిబిషన్ ( గ్రూప్ వ్యక్తిగత) మొదలైన పోటీలు నిర్వహించి అత్యంత ప్రతిభ కనబరిచిన వారికి ప్రథమ, ద్వితీయ,తృతీయ నగదు బహుమతి తోపాటు ప్రశంసా పత్రం అందజేశారు. కార్యక్రమంలోఐ క్యూ ఏసీ కోఆర్డినేటర్ డా .సురేష్ బాబు,అకడమిక్ కో ఆర్డినేటర్ డా. ఎం.అరుణ, ఎన్ఎస్ ఎస్ 1,2,3 యూనిట్ప్రోగ్రాం అధికారులు కవిత,రామా రత్నమాల, డా. వి.మమత, అధ్యాపకులు సామ్యేల్ ప్రవీణ్ కుమార్ ,సుజాత, మధు,డా.లక్ష్మీ కాంతం, డా. సునీత, రాజేశ్వరి, డా.బాల రాజు, రేణుక, శ్రీలత, అరుణ, సారంగపాణి, జ్యోతి, లకన్ సింగ్,యుగంధర్ వివిధ కళాశాలల విద్యార్థులు, యువతీ యువకులు పాల్గొని విజయంతం చేశారు.

# బ్యాంక్ పాస్ బుక్ ప్రింటర్‌ను ప్రారంభం

**దుగ్గొండి,తెలంగాణ ముచ్చట్లు :**
మండలంలోని మందపల్లి గ్రామంలో గల టీజీబీ (తెలంగాణ గ్రామీణ బ్యాంక్)-ఐరిక్స్ బ్యాంక్ మిత్ర రౌతు సౌందర్య సెంటర్ లో గురువారం టీజీబీ మేనేజర్ మోహన్ రాజ్ ఆధ్వర్యంలో, ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్ఐ నీలో వెంకటేశ్వర్లు నూతన పాస్ బుక్ ప్రింటర్‌కు రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ బ్యాంక్ సేవలపట్ల అవగాహనతో ఉండాలని అన్నారు. గ్రామాలలో ఉన్న ప్రతి సీఎస్‌పీ సెంటర్‌లో తప్పనిసరిగా సైబర్ క్రైమ్ నెంబర్లు, పోలీస్ శాఖ నంబర్లను బ్యాంక్ ఖాతాదారులకు తెలిసేలా పొందుపరచుకోవాలని ఎస్ఐ అన్నారు. ముందు జాగ్రత్తగా బ్యాంక్ మిత్ర సెంటర్లలోను సీసీ కెమెరాలను బిగించుకోవాలని బ్యాంక్ మిత్రలకు ఎస్ఐ సూచించారు. ఈ కార్యక్రమంలో ఐరెక్స్ ఛానల్ మేనేజర్ కొర్ర నరసింహ, వివో అధ్యక్షురాలు మేదరి పద్మ, వివోఏ అంబరగొండ మధుర భాయ్, మహిళా సంఘాల బుక్ కీపర్ లింగాల సుమలత, బ్యాంక్ మిత్రులు రౌతు సౌందర్య, బొమ్మగాని మమత, గంజి అనురాధ, జీపీ కారోబార్ వాడికారి బాబురావ్, అంబరగొండ గోవర్ధన్, మేదరి సురేష్, లింగాల బుచ్చయ్య, మేదరి వీరమల్లు,వరికల బాబురావ్, బ్యాంక్ సిబ్బంది చలుపూరి విజేందర్, తదితరులు, పాల్గొన్నారు.

# ఇంటర్ రెండవ సంవత్సర మొదటి పరీక్ష ప్రశాంతం

**- ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన**

**పెద్దపల్లి- తెలంగాణ ముచ్చట్లు :**
జిల్లాలో ఇంటర్ రెండవ సంవత్సరం మొదటి పరీక్ష గురువారం ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు.ఇంటర్ రెండవ సంవత్సరం తెలుగు, హిందీ, ఉర్దూ భాష పరీక్షలు జరిగాయని, ఈ పరీక్షకు (4900) మంది హాజరు కావాల్సి ఉండగా, (4796)మంది హాజరు కాగా,(104) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, గురువారం 97.87 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని, ఈ రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలిపారు.

# పదోన్నతితో బదిలీపై వెళుతున్న అధికారినికి ఘన సన్మానం

**మందమర్రి టౌన్, తెలంగాణ ముచ్చట్లు :**
మందమర్రి ఏరియాలో ఎస్టేట్ అధికారినిగా సేవలందించి పదోన్నతిపై మణుగూరు ఏరియాకు బదిలీ పై వెళ్తున్న అధికారిని స్వప్ని గురువారం ఏరియా జిఎం కార్యాలయంలో ఏరియా ఇన్చార్జి జియం అబ్దుల్ ఖాదర్, ఏరియా ఉన్నత అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏరియా ఇన్చార్జి జిఎం మాట్లాడుతూ ఏరియాలో అధికారిని చేసిన సేవలను కొనియాడారు. ప్రతి ఒక్క అధికారికి ఉన్నత పదవులు రావడం, ఉన్న స్థలం నుండి వేరొక స్థలానికి బదిలీపై వెళ్లడం అనివార్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇన్చార్జి ఎస్ఓటు జి ఎం రవీందర్, ఏరియా పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, ఈఐడి డీజీఎం రాజన్న, జనరల్ మేనేజర్ కార్యాలయ సిబ్బంది, అన్ని గనుల విభాగాల హెచ్ఓడిలు, అధికారులు పాల్గొన్నారు.

# ఫిల్టరేషన్ ప్రమాణాలు పాటిస్తూ నీటి శుద్ధీకరణ చేయాలి



**హనుమకొండ, తెలంగాణ ముచ్చట్లు :**
ఫిల్టరేషన్ ప్రమాణాలు పాటిస్తూ నీటి శుద్ధీకరణ చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురు వారం కాకతీయ ఫిల్టర్ బెడ్ (కేయుసి) ను మేయర్ ఆకస్మికంగా తనిఖీ చేసి నీటి సరఫరా శుద్ధీకరణ తీరును ఇంజ నీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వేసవి కాలం నేపథ్యంలో నీటి సరఫరాలో ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందస్తుగా చర్యలు చేపట్టాలని నీటి శుద్ధీకరణ కోసం నిర్దేశిత ప్రమాణాలు పాటిస్తూ నీటి వృధాను నివారించడానికి ఎప్పటికపుడు లీకేజీ లను అరికడుతూ ప్రణాళిక బద్ధంగా నీట్ సరఫరా జరగాలని మేయర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఈఈలు మహేందర్ మాధవిలత సంతోష్ బాబు డిఈ రాజ్ కుమార్ ఏఈలు హరికుమార్ సరిత పాల్గొన్నారు.

# తీవ్రంగా ఖండించిన భారత్

**ఇంటర్‌నెట్ డెస్క్, తెలంగాణ ముచ్చట్లు :**
బ్రిటిష్ రాజధాని లండన్‌లో భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ భద్రతా ఉల్లంఘనకు గురయ్యారు. ఖలిస్తానీ మద్దతుదారులు చాథమ్ హౌస్ వద్ద నిరసన చేపట్టారు. ఆ క్రమంలో భద్రతా బారికేడ్లను బద్దలు కొట్టడానికి ప్రయత్నించారు. ఈ ఘటనపై భారత ప్రభుత్వం తీవ్రంగా అసంతృప్తి వ్యక్తం చేసింది. ఖలిస్తాన్‌కు కఠినమైన సూచనలు జారీ చేసింది. మరోవైపు బ్రిటిష్ ప్రభుత్వం కూడా ఈ సంఘటనను ఖండించింది. పోలీసులు వెంటనే పరిస్థితిని అదుపులోకి తెచ్చారని, ఎలాంటి బెదిరింపులను అంగీకరించబోమని హెచ్చరించింది. బుధవారం ఎస్. జైశంకర్ చాథమ్ హౌస్‌లో జరిగిన కార్యక్రమం అనంతరం బయలుదేరుతున్న సమయంలో ఖలిస్తానీ నిరసనకారులు "భారత వ్యతిరేక" నినాదాలు చేస్తూ భద్రతా వలయాన్ని ఛేదించడానికి ప్రయత్నించారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలో పసుపు జెండాలను పట్టుకున్న నిరసనకారులు భారత వ్యతిరేక నినాదాలు చేస్తున్నట్లు కనిపించారు. జైశంకర్ కదలడం ప్రారంభించిన వెంటనే, ఒక వ్యక్తి పోలీసు బారికేడ్‌ను బద్దలు కొట్టి, ఆయన కాన్వాయ్ ముందుకు వచ్చి దారిని అడ్డుకోవడానికి ప్రయత్నించాడు. కానీ ఆ క్రమంలోనే పోలీసులు వెంటనే అప్రమత్తమై, అతన్ని అక్కడి నుంచి తొలగించి, అరెస్టు చేశారు. బ్రిటిష్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ఈ సంఘటనను ఖండిస్తూ 'ఇటువంటి బెదిరింపు చర్యలను మేము తిరస్కరిస్తున్నామని పేర్కొంది. మెట్రోపాలిటన్ పోలీసులు వెంటనే పరిస్థితిని చక్కదిద్దారని కూడా తెలిపారు. మరోవైపు భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ (ప్రతినిధి రణధీర్ జైస్వాల్ కూడా ఈ ఘటనపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ చిన్న వేర్పాటువాద, తీవ్రవాద సమూహం రెచ్చగొట్టే కార్యకలాపాలను మేము ఖండిస్తున్నామన్నారు. ఇలాంటి అంశాలు ప్రజాస్వామ్య స్వేచ్ఛను దుర్వినియోగం చేస్తున్నాయని, ఆతిథ్య దేశం (బ్రిటన్) తన దౌత్య బాధ్యతలను నిర్వర్తించాలని పేర్కొన్నారు. బుధవారం చెవెనింగ్ హౌస్ లో జైశంకర్ యుకె విదేశాంగ కార్యదర్శి డేవిడ్ లామీతో చర్చలు జరుపుతున్న సమయంలో ఈ భద్రతా ఉల్లంఘన జరిగింది. చెవెనింగ్ హౌస్‌లో ఇద్దరు నాయకులు "ద్వైపాక్షిక సంబంధాల పూర్తి స్పెక్ట్రం" గురించి చర్చించారు. వీటిలో తిరిగి ప్రారంభించబడిన



స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం చర్చలు, ప్రాంతీయ, ప్రపంచ సమస్యలు కూడా ఉన్నాయి. చాథమ్ హౌస్ వద్ద నిరసనకారులను ఆపడానికి పెద్ద సంఖ్యలో పోలీసు బలగాలు కూడా ఉన్నాయి. అయినా కూడా ఈ సంఘటన జరిగింది. ఈ సంఘటన నేపథ్యంలో భారతదేశం, బ్రిటన్ మధ్య సంబంధాలు ప్రభావితం అయ్యే అవకాశం ఉందని పలువురు అంటున్నారు. దీంతోపాటు అక్కడి భద్రతా వ్యవస్థలపై కూడా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. భారత ప్రభుత్వం ఈ అంశంపై అసంతృప్తి వ్యక్తం చేసింది.



### ఆహారపదార్థాల్లో వినియోగించేలా
## చర్యలు చేపట్టాలి

**నంద్యాల, తెలంగాణ ముచ్చట్లు :**
జిల్లాలోని రైతులు ప్రకృతి వ్యవసాయంపై మొగ్గు చూపాలని కలెక్టర్ రాజకుమారి పిలుపునిచ్చారు. గురువారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో రైతు సాధికారిక సంస్థ – ప్రజా భాగస్వామ్యం ప్రకృతి వ్యవసాయ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రసాయన ఎరువులు, క్రిమిసంహారక మందులవల్ల భూమి సారం పోవడమే కాకుండా మానవుల ఆరోగ్యం కూడా దెబ్బతింటుందని అన్నారు. జిల్లాలోని 1633 అంగన్‌వాడీ కేంద్రాలు, 86 సంక్షేమ వసతిగృహాల ఆవరణలో ఆకుకూరలు పెంచి ఆహారపదార్థాల్లో వినియోగించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, ఉద్యానవన శాఖ అధికారి నాగరాజు, జిల్లా పట్టుపరిశ్రమల అధికారి పరమేశ్వరి, కేవీకే సైంటిస్ట్ బాలరాజు, డీఆర్‌డీఏ పీడీ శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మహిళా సాధికారతకు నిర్దేశించిన లక్ష్యాలపై దృష్టి సారించాలని కలెక్టర్ రాజకుమారి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో డీఆర్‌డీఏ ద్వారా అమలయ్యే కార్యక్రమాల ప్రగతిపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో అమలవుతున్న అన్ని పారామీటర్ల సంక్షేమ పథకాల లక్ష్యసాధనలో దృష్టి పెట్టాలని ఏపీఎం, సీసీలను ఆమె ఆదేశించారు.

## టాస్క్ సంస్థకు నీతి ఆయోగ్ ప్రశంసలు..

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**
బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్)కు నీతి ఆయోగ్ ప్రశంసలు దక్కాయి. ఈ సందర్భంలో నీతి ఆయోగ్ ప్రశంసలు తెలంగాణ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మా ప్రభుత్వం చేసిన కృషికి ఇది నిదర్శనమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. సోషల్ మీడియాలో నీతి ఆయోగ్ నివేదిక గురించి ప్రస్తావిస్తూ, టాస్క్ ద్వారా తెలంగాణ యువత, విద్యార్థులకు కలిగిన ప్రయోజనాలను గుర్తు చేశారు. 2014లో తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ మార్గదర్శనంలో టాస్క్‌ను ప్రారంభించి, అనేక విజయాలు సాధించిందని కేటీఆర్ తెలిపారు. ముఖ్యంగా, టాస్క్ ద్వారా పారిశ్రామిక వర్గాలు, విద్యారంగం, ప్రభుత్వాలను కలుపుతూ, నాణ్యమైన మానవ వనరుల తయారీకి, శిక్షణకు టాస్క్ ఎంతగానో ఉపయోగపడిందని అన్నారు. టాస్క్ సాధించిన విజయాలను నీతి ఆయోగ్ తన నివేదికలో ప్రత్యేకంగా ప్రస్తావించడం పట్ల కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఇది గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ యువత కోసం స్కిల్లింగ్ రంగంలో చేసిన సేవకు దక్కిన గుర్తింపని ఆయన అభివర్ణించారు. గత పది సంవత్సరాలలో టాస్క్ సంస్థ అనేక గొప్ప విజయాలు సాధించిందని కేటీఆర్ పేర్కొన్నారు. ముఖ్యంగా 761 కాలేజీల్లోని విద్యార్థులకు శిక్షణ ఇచ్చిందని, 9.84 లక్షల మంది విద్యార్థులకు, 18,650 మంది ఫ్యాకల్టీకి శిక్షణ అందించిందని ఆయన గుర్తు చేశారు. సుమారు 80 పారిశ్రామిక సంస్థలతో భాగస్వామ్యాలు ఏర్పాటు చేసుకుని, 35 వేల మందికి పైగా విద్యార్థులు, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించిందని కేటీఆర్ తెలియజేశారు. నైపుణ్యవంతమైన తెలంగాణను ఏర్పాటు చేసే దిశగా టాస్క్ సంస్థ ఆవిర్భావం, దాని పనితీరు ఒక గొప్ప మైలురాయిగా నిలిచిపోతుందని ఆయన అన్నారు.

**నీతి ఆయోగ్ ప్రశంసలు**

నీతి ఆయోగ్ తన నివేదికలో టాస్క్ యొక్క పనితీరును గొప్పగా ప్రశంసించింది. స్కిల్లింగ్ రంగంలో అందరికీ అవకాశాలు అందేలా, విద్యార్థులకు ఉద్యోగాలు అందేలా, నైపుణ్యం కల్పించేలా టాస్క్ గొప్పగా పని చేసిందని నివేదికలో తెలియజేసింది. ముఖ్యంగా, సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి టాస్క్ సంస్థ ద్వారా ఎంతగానో లబ్ధి చేకూరిందని పేర్కొంది. పారిశ్రామిక వర్గాల అవసరాలకు అనుగుణంగా టాస్క్ ఇచ్చిన శిక్షణ వల్ల విద్యార్థులు, యువత ఉపాధి అవకాశాలను సులభంగా పొందగలిగారని, టాస్క్ యొక్క పనితీరును నీతి ఆయోగ్ అభినందించింది.

## దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోయే ఆస్కారం ఉంది

**చెన్నై, తెలంగాణ ముచ్చట్లు :**
దేశంలో తాజా జనాభా లెక్కల ప్రకారం ఎంపీల సంఖ్య పెంచి, వారిని అలంకార బొమ్మలుగా కూర్చొబెట్టడం వల్ల కలిగే ప్రయోజనం ఏమిటని తమిళగ వెట్రి కళగం అధ్యక్షుడు, సినీ నటుడు విజయ్ ప్రశ్నించారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన వల్ల రాష్ట్రానికి ఏదైనా అన్యాయం జరుగుతుందని తెలిస్తే అన్ని పార్టీలతో కలిసి టీవీకేపోరాటం చేస్తుందని ఆయన బుధవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. భారత రాజ్యాగంలోని 84వ ఆర్టికల్ సవరణ మేరకు లోక్‌సభ సీట్ల పునర్విభజనను 2026 వరకు నిలుపుదల చేసారన్నారు. ఆ తర్వాత పునర్విభజనపై కేంద్రం దృష్టిసారించే అవకాశం ఉందన్నారు. అయితే, ఈ పునర్విభజన ఏ ప్రాతిపదికన చేస్తారన్న విషయంపై స్పష్టత లేదన్నారు. లోక్‌సభలో సీట్ల సంఖ్య పెంచాలన్నా, తగ్గించాలన్నా.. మరోమారు రాజ్యాంగ సవరణ జరగాల్సి ఉందన్నారు. ఈ పునర్విభజన ఏ విధంగా జరిగినా అందులో జనాభా సంఖ్య మాత్రం ప్రధాన ప్రాతిపదికంగా ఉంటుందనేది బహిరంగ రహస్యమన్నారు. దీనివల్ల దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోయే ఆస్కారం ఉందన్నారు. గడిచిన 50 యేళ్ళుగా విద్య, వైద్యం, కుటుంబ నియంత్రణ వంటి అంశాలపై తమిళనాడు వంటి దక్షిణాది రాష్ట్రాలు రూ.కోట్లు వెచ్చించి, విజయం సాధించాయన్నారు. ఇప్పుడది దక్షిణాది రాష్ట్రాలకు అపారమైన నష్టాన్ని చేకూర్చుతుందన్నారు. ఇప్పటికే ఒక రాష్ట్రంలో 80 లోక్‌సభ సీట్లుంటే ఇతర రాష్ట్రాల కంటే ఆ రాష్ట్రం ఎంతో శక్తివంతంగా ఉంటుంద న్నారు. పునర్విభజన వల్ల ఈ సీట్ల సంఖ్య మరింత పెరుగుతుందన్నారు. దక్షిణాది రాష్ట్రాలతో పోల్చితే యూపీ లేదా బీహార్ వంటి రాష్ట్రాల్లో సీట్ల సంఖ్య పెరిగితే దీన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ సహించజాలమన్నారు. కొత్తగా నిర్మించిన పార్లమెంట్ భవనాన్ని 888 మంది ఎంపీలు కూర్చొనేలా కేంద్ర తీర్చిదిద్దడం వెనుక దీర్ఘకాలిక



ప్రణాళికలో భాగంగా తెలుస్తుందన్నారు. ఒకవేళ దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి హాని కలగకుండా ఇతర రాష్ట్రాలకు మేలు చేకూర్చేలా పునర్విభజన చేసినప్పటికీ దాన్ని కూడా అంగీకరించలేమన్నారు. ఎంపీల సంఖ్య పెంచుకుని వారిని అలంకార బొమ్మలుగా కూర్చోబెట్టడం వల్ల కలిగే ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు. లోక్‌సభ, శాసనసభ సభ్యుల సంఖ్య తక్కువ అనేది ప్రజాసమస్య కాదన్నారు. దానికంటే అనేక సమస్యలు సమాజంలో ఉన్నాయని, వీటి పరిష్కారం కోసం పాలకులు దృష్టిసారించాని కోరారు. ప్రజలు పన్నుల రూపంలో చెల్లించే సొమ్మును లక్షల కోట్ల రూపాయలను ఎంపీల జీతభత్యాలకు, ఇతర సౌకర్యాలకు ఖర్చు చేస్తున్నారని గుర్తు చేశారు. ఇలాంటి అంశాలన్నింటినీ పరిగణన లోకి తీసుకుని 1971 జనాభా లెక్కల ప్రకారం చేపట్టిన ఎంపీల సీట్ల సంఖ్యలో ఎలాంటి మార్పులు లేకుండా యధాతథంగా ఉంచాలన్నారు. అలాకుండా తాజా జనాభా లెక్కల ప్రకారం లోక్‌సభ సీట్ల సంఖ్య పునర్విభజించి, ఒకటి రెండు రాష్ట్రాల్లో వచ్చిన సీట్ల సంఖ్యతో అధికారాన్ని చెలాయించాలని చూస్తే మాత్రం రాష్ట్రంలోని అన్ని పార్టీలతో కలిసి తాము పోరాటం చేస్తామని విజయ్ విడుదల చేసిన ప్రకటనలో స్పష్టం చేశారు.

## ట్రంప్‌ను 19వ శతాబ్ధపు సామ్రాజ్యవాది



**తిరువనంతపురం, తెలంగాణ ముచ్చట్లు :**
సీపీఎం రాష్ట్ర స్థాయి సమావేశాలు ఇవాళ కేరళలోని కొల్లాంలో ప్రారంభం అయ్యాయి. ఆ సమావేశాన్ని మాజీ నేత ప్రకాశ్ కారత్ ప్రారంభించారు. తన ప్రారంభోపన్యాసంలో ప్రధాని మోదీ ప్రభుత్వాన్ని నియో–ఫాసిస్ట్ ప్రభుత్వంగా ఆయన పేర్కొన్నారు. తమ పార్టీ రూపొందించిన రాజకీయ తీర్మాన ముసాయిదాలో .. మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వాన్ని నియో–ఫాసిస్ట్‌గా అభివర్ణించామని తెలిపారు. ప్రస్తుతం ఆ సర్కారు ఫాసిస్ట్ కాదు అని, ఆ ప్రభుత్వం నియో–ఫాసిస్ట్ విధానాలను ప్రదర్శిస్తున్నట్లు విమర్శించారు. తాజా రాజకీయ పరిస్థితిని వివరించేందుకు తొలిసారి ఆ పదాన్ని వాడినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రతి దేశంలోనూ ఫాసిస్ట్ శక్తులు ఉంటాయని, ఓ గ్రూపును వాళ్లు శత్రువుగా భావిస్తారని, వాళ్ల మైనార్టీలు, శరణార్థులు కావొచ్చు అని, అయితే భారత్‌లో ఆర్ఎస్ఎస్‌కు చెందిన హిందూత్వ ఐడియాలజీ ఓ భిన్నమైందని, అందుకే దాన్ని నియో–ఫాసిస్ట్‌గా నామకరణం చేసినట్లు ప్రకాశ్ కారత్ తెలిపారు. తన ప్రసంగంలో మోదీ కన్నా ఎక్కువగా ట్రంప్‌పై విరుచుకుపడ్డారు కారత్. 19వ శతాబ్ధపు సామ్రాజ్యవాది ట్రంప్ అని విమర్శించారు. ఎన్నో ఎన్నో రాజ్యాలను సొంతం చేసుకోవాలని ట్రంప్ చూస్తున్నట్లు ఆరోపించారు. గ్రీన్‌ల్యాండ్, పనామా కెనాల్, కెనడా, గాజా స్ట్రిప్‌లపై ట్రంప్ కన్నేశారని, ఆ ప్రయత్నాలను ప్రకాశ్ కారత్ తప్పుపట్టారు. ట్రంప్ తరహాలో మోదీ ఇజ్రాయిల్‌కు మద్దతు ఇచ్చారని, దీన్ని వ్యతిరేకిస్తున్నట్లు ప్రకాశ్ కారత్ తెలిపారు. ఒకవేళ ట్రంప్ విధానాలకు మోదీ పచ్చజెండా ఊపితే, అప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఇండియాకు కష్టాలు ఎదురవుతాయన్నారు. ట్రంప్ విదేశాంగ విధానాలను వ్యతిరేకించిన సీపీఎం నేత.. ఇటీవల జెలెన్‌స్కీతో జరిగిన భేటీలో అమెరికా అధ్యక్షుడు ప్రవర్తించిన తీరును మాత్రం ఖండించలేకపోయారు.

## సీఎం రేవంత్ రెడ్డి
# పాలనపై విమర్శలు



**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**
సీఎం రేవంత్ రెడ్డి పాలనపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డి గారూ.. మీరు చేస్తున్నది తెలంగాణ రైజింగ్ కాదు, తెలంగాణ ఫాలింగ్ అని సూచించారు. గత ఆరేళ్లలో ఫిబ్రవరి నెల జీఎస్టీ కలెక్షన్ల వృద్ధి రేటు (2021 కరోనా సంవత్సరం మినహా) ఎప్పుడూ 6శాతం కంటే ఎక్కువే నమోదు అయింది. కానీ రేవంత్ రెడ్డి పాలన కరోనా సమయాన్ని తలపిస్తూ ఒక శాతం మాత్రమే నమోదు చేసిందని తెలిపారు. మీరు, మీ ప్రభుత్వ పాలనా వైఫల్యానికి ఇది మరో నిదర్శనమని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో తగ్గిన ప్రజల కొనుగోలు శక్తికి ఇది అద్దం పడుతున్నదని హరీశ్‌రావు అన్నారు. హైడ్రా, మూసీ వంటి తలా తోక లేని నిర్ణయాలు, అనాలోచిత చర్యల వల్ల ఆగస్టు 2024 తర్వాత రిజిస్ట్రేషన్ శాఖ ఆదాయం గణనీయంగా తగ్గిందని తెలిపారు. 2024 ఏప్రిల్ – నవంబర్, 2023 ఏప్రిల్ – నవంబర్ మధ్య కాలంలో వాహన విక్రయాలు పోల్చితే −0.8 శాతం నమోదు అయ్యినట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయని అన్నారు. ఆదాయంలో తక్కువ వృద్ధి రేటు, రిజిస్ట్రేషన్లు, వెహికిల్ టాక్స్ లో నెగెటివ్ వృద్ధి రేటు రేవంత్ రెడ్డి పాలన వైఫల్యాన్ని ఎండ గడుతున్నాయని హరీశ్‌రావు విమర్శించారు. ఇప్పటికైనా ప్రజలకు క్షమాపణలు చెప్పి.. పాలన పై శ్రద్ధ వహించాలని డిమాండ్ చేశారు.

## సీఎం రేవంత్ రెడ్డి తన పదవికి రాజీనామా చేయాలి



**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**
గ్రాడ్యుయేట్లు ఇచ్చిన రెఫరెండాన్ని శిరసావహిస్తూ సీఎం రేవంత్ రెడ్డి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని బీఆర్ఎస్ సోషల్‌మీడియా కన్వీనర్ వై.సతీశ్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రచారంలో స్వయంగా రేవంత్ రెడ్డినే యువతకు పిలుపునిచ్చారని.. ఏడాదిలో 50 వేల ఉద్యోగాలు ఇస్తేనే ఓటేయాలని అడిగారని గుర్తుచేశారు. కానీ అదంతా పచ్చి అబద్ధం కాబట్టే గ్రాడ్యుయేట్లు కాంగ్రెస్‌ను ఛీకొట్టారని స్పష్టం చేశారు. అసలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఉద్యోగాలే ఇవ్వలేదని వై.సతీశ్‌రెడ్డి విమర్శించారు. జాబ్ క్యాలెండర్ పేరుతో మోసం చేశారని మండిపడ్డారు. కొత్తగా ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదని.. ఎన్నికల ముందు యువతకు ఇచ్చిన ఏ ఒక్క మాటను నిలబెట్టుకోలేదని అన్నారు. నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి దానికి కూడా ఎగనామం పెట్టారని పేర్కొన్నారు. ఇక స్కీముల విషయంలోనూ అదే జరిగిందని ఆరోపించారు. తమ స్కీములన్ని అమలైతేనే ఓటు వేయండని రేవంత్ రెడ్డి చెప్పారని వై.సతీశ్‌రెడ్డి తెలిపారు. రైతుబంధు, రైతుభరోసా, బోనస్ అందినవాళ్లే తమకు ఓటు వేయండని పదే పదే ప్రసంగాలు చేశారని అన్నారు. రుణమాఫీ అయినవాళ్లే మాకు ఓటు వేయండి.. కానీ వాళ్లు మీకు నచ్చినోళ్లకు వేసుకోండని చెప్పారన్నారు. కానీ రుణమాఫీ కాలేదు.. రైతు భరోసా రాలేదు.. బోనస్ బోగస్ అయ్యింది కాబట్టే గ్రాడ్యుయేట్ ఓటర్లు నిక్కచ్చిగా తీర్పు ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఓడించారని తెలిపారు. ప్రభుత్వం ప్రచారం చేసుకుంటున్న ఏ ఒక్క పథకం తమకు అందలేదని బల్లగుద్ది మరీ గ్రాడ్యుయేట్లు తీర్పు చెప్పారని వై.సతీశ్‌రెడ్డి అన్నారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఏ ఒక్కటి కూడా అమలు కాలేదని యువ ఓటర్లు తీర్పునిచ్చారన్నారు. ఇకనైనా ప్రభుత్వం, రేవంత్ రెడ్డి తమ అసమర్థతను ఒప్పుకుని.. రాష్ట్ర ప్రజలకు, నిరుద్యోగ యువతకు క్షమాపణలు చెప్పి.. తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. గతంలో కొడంగలో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెప్పి మల్కాజ్ గిరికి వలస వచ్చినట్టుగా ఇప్పుడు కూడా సిగ్గు ఎగ్గు వదిలేసి పదవిలో కొనసాగితే అంతకుమించిన అవమానం మరొకటి ఉండదని అన్నారు..

## బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్.. !

**చెన్నై, తెలంగాణ ముచ్చట్లు :**
నామక్కల్ కోళ్ల ఫారాల్లో 2 కోట్ల గుడ్లు నిల్వ ఉండడంతో యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నామక్కల్ మండల పరిధిలో నామక్కల్, ఈరోడ్, తిరుప్పూర్, పల్లడం తదితర ప్రాంతాల్లో 6 కోట్లకు పైగా కోళ్లను పెంచుతున్నారు. ఆ కోళ్లు ప్రతిరోజు 5 కోట్ల గుడ్లు పెడుతుంటాయి. ఈ గుడ్లను రాష్ట్ర ప్రభుత్వ పౌష్టికాహార పథకంలో వినియోగిస్తుండగా, పొరుగు రాష్ట్రాలు, విదేశాలకు ఎగుమతి చేస్తుంటారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బర్డ్ ఫ్లూ విస్తరణ, ఎండల కారణంగా ప్రజలు కోడిగుడ్ల వినియోగం తగ్గించారు. దీంతో, కోళ్ల ఫాంలలో గుడ్ల నిల్వలు పెరుగుతున్నాయి. డిమాండ్ తగ్గడంతో ఐదు రోజుల్లో గుడ్డుపై సుమారు 1.10 పైసలు తగ్గించి ప్రస్తుతం ఫాం ధర 3.80 పైసలుగా ఉంది. ప్రస్తుతం ఫాంలలో 2 కోట్ల గుడ్లు నిల్వ ఉన్నాయని, మరో రెండు రోజుల్లో ఇవి పాడయ్యే అవకాశముందని, అలాగే, నిల్వలు కూడా పెరిగే అవకాశముందని ఫాం యజమానులు వాపోతున్నారు.

# బొగ్గు గనిలో కూలిన పైకప్పు..మృతి

**ఇంటర్‌నెట్ డెస్క్, తెలంగాణ ముచ్చట్లు :**

బొగ్గు గనిలో అనుకోకుండా పై కప్పు కూలి ప్రమాదం సంభవించింది. అదే సమయంలో అక్కడ పలువురు కార్మికులు పనిచేస్తుండగా, ఇప్పటివరకు ముగ్గురు మృతి చెందినట్లు తెలుస్తోంది. దీంతోపాటు అక్కడ చిక్కుకున్న మరికొంత మందిని రక్షించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.ఓ బొగ్గు గనిలో ఆకస్మాత్తుగా పైకప్పు కూలిపోయింది. దీంతో గనిలో పనిచేస్తున్న కార్మికులలో ముగ్గురు వ్యక్తులు మరణించారు. ఈ విషాదకర ప్రమాదం మధ్యప్రదేశ్ బేతుల్ జిల్లాలో చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న వెంటనే రెస్క్యూ బృందాలు, పోలీసు బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని సహాయ చర్యలు చేపట్టాయి.ఈ ప్రమాదం జరిగిన సమయంలో గనిలో మరికొంత మంది చిక్కుకున్నట్లు సమాచారం. ఈ ప్రమాదం గురువారం మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో వెస్టన్ కోల్ ఫీల్డ్స్ లిమిటెడ్ పరఖేడ ప్రాంతంలో జరిగింది. అక్కడ కార్మికులు ఛత్తర్‌పూర్-1 గని లోపల దాదాపు 3.5 కి.మీ దూరంలో ఉన్న కాంటూర్ మైనర్ విభాగంలో పనిచేసు న్నారు. ఆ సమయంలో పైకప్పు కూలడంతో చాలా మంది దాని కింద చిక్కుకున్నారు. ఇప్పటివరకు ముగ్గురు ఉద్యోగులు మరణించినట్లు సమాచారం అందింది. మృతులలో షిఫ్ట్ ఇంచార్జ్ గోవింద్, ఓవర్ మాన్ హరి చౌహాన్, మైనింగ్ సర్దార్ రామ్‌దేవ్ పాండొలే ఉన్నారు. ఈ విభాగాన్ని జాయ్ మైనింగ్ సర్వీస్‌గా గుర్తించారు. ఈ గనిలో ఆస్ట్రేలియన్ యంత్రాలు అమర్చబడి ఉన్నాయి. ఘటన జరిగిన వెంటనే కలెక్టర్ నరేంద్ర కుమార్ సూర్యవంశీ, ఎస్పీ నిశ్చల్ ఎన్ ఝరియా ఘటనా స్థలానికి



చేరుకున్నారు. ఈ క్రమంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని ఎస్పీ ఝరియా తెలిపారు. ఈ ప్రమాదం గురించి సమాచారం అందిన వెంటనే, స్థానిక ప్రజలు, కుటుంబ సభ్యులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. వారు తమ కుటుంబ సభ్యులను కాపాడాలని కోరుతున్నారు. మరోవైపు రెస్క్యూ బృందాలు గనిలోకి ప్రవేశించి, చిక్కుకున్న కార్మికులను రక్షించడానికి ప్రయత్నాలు చేస్తున్నాయి.

**ప్రజల డిమాండ్**

ఈ ప్రమాదం పట్ల స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బొగ్గు గనుల్లో జరిగే ప్రమాదాలు, ముఖ్యంగా పైకప్పు కూలడం వంటి ఘటనలు, తరచుగా జరుగుతున్నాయి. ఈ ప్రమాదాలు కార్మికుల జీవితాలను ప్రమాదంలో పడేస్తున్నాయి. ప్రభుత్వం ఈ ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని, గనులలో సురక్షితమైన పని పద్ధతులను అమలు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై విచారణ జరిపించాలని, బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు. ప్రస్తుతం రెస్క్యూ బృందాలు వారి ప్రయత్నాలను కొనసాగిస్తున్నాయి. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం సహాయం అందించడానికి చర్యలు తీసుకుంటోంది. ఇటీవల తెలంగాణ %బూదీజ% టన్నెల్ ప్రమాద ఘటన మరువక ముందే, మళ్లీ అలాంటి ప్రమాదం జరగడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.



# ఇండియా ఏఐ కంప్యూట్ పోర్టల్ ప్రారంభం..

**ఇంటర్‌నెట్ డెస్క్, తెలంగాణ ముచ్చట్లు :**

కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్విని వైష్ణవ్ గురువారం 'ఇండియా ఏఐ కంప్యూట్' పోర్టల్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమం 'ఇండియా ఏఐ మిషన్'కు ఏడాది పూర్తైన సందర్భంగా నిర్వహించారు. ఈ పోర్టల్ విద్యార్థులు, స్టార్టప్‌లు, పరిశోధకులు, విద్యావేత్తలు, ప్రభుత్వ విభాగాలకు 18,000 కంటే ఎక్కువ లు, క్లౌడ్ స్టోరేజ్, ఇతర సేవలను అందించడంలో సాహాయం చేస్తుంది. ఈ పోర్టల్ ప్రధానంగా టెక్నాలజీని అందరికీ చేరువచేసి, ఆవిష్కరణలను ప్రోత్సహించే లక్ష్యంతో పనిచేస్తుంది. ఈ పోర్టల్ ద్వారా వాడకం కోసం అత్యాధునిక ఇన్ఫ్రాస్ట్రక్చర్ అందుబాటులో ఉంటుంది.పోర్టల్‌లో నాణ్యత గల డేటాసెట్‌లు కూడా ఉన్నాయి. దీని ద్వారా మోడళ్లను రూపొందించడానికి, వీటిని వ్యక్తిగత అవసరాల కోసం ఉపయోగించడానికి అవకాశం ఉంది. దీంతోపాటు మంత్రి 'ఏఐకోష్' ప్లాట్‌ఫామ్‌ను కూడా ప్రారంభించారు. ఇది డేటాసెట్‌లు, ఇతర శక్తివంతమైన వనరులతో కూడిన ఆవిష్కరణలను ఉత్పత్తి చేయడానికి అవసరమైన సేవలను అందిస్తుంది. ఈ క్రమంలో 'ఇండియా ఏఐ మిషన్' ద్వారా భారతదేశం మరింత ఆవిష్కరణలను అందించే ప్రణాళికలను అమలు చేయనుంది. కోణంలో ఈ వేదికలు భారతదేశానికి ప్రత్యేకమైన, సొంత మౌలిక సదుపాయాల రూపకల్పనకు అవకాశం కల్పిస్తాయి. తద్వారా భారతదేశం అత్యాధునిక మోడల్‌లతో ప్రపంచంలోనే మరింత ప్రభావాన్ని చూపించనుంది.భారతదేశం సొంత మౌలిక సదుపాయాలున్న ఐఏ నామునాకు సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు అశ్విని వైష్ణవ్. అంతేకాదు ఇప్పటికే ఈ ప్రాజెక్టుకు 67 దరఖాస్తులు వచ్చాయన్నారు. భారత్ చంద్ర మిషన్‌ను తక్కువ ఖర్చుతో చేసిందని, అదే విధంగా ప్రాథమిక మోడల్ విషయంలో కూడా ఇదే విధానాన్ని అవలంబిస్తామని కేంద్ర మంత్రి అన్నారు. భారతదేశం ఇతర దేశాల కంటే చాలా తక్కువ ఖర్చుతో దీనిని నిర్మించగలదని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ క్రమంలో వచ్చే మూడు నాలుగు ఏళ్లలో భారతదేశం ప్రపంచవ్యాప్తంగా పోటీ పడగల సొంత లను కలిగి ఉంటుందని వైష్ణవ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఉపయోగించడానికి అయ్యే ఖర్చు చారిత్రాత్మకంగా గంటకు రూ. 100 కంటే తక్కువగా ఉండాలని ఆయన తెలిపారు. కంప్యూట్ పోర్టల్ ప్రారంభం ద్వారా దేశవ్యాప్తంగా %ూ×% అమలు, విస్తరణ విధానాన్ని మెరుగుపరుస్తుందని ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కార్యదర్శి ఎస్ కృష్ణన్ తెలిపారు. గత ఏడాది మార్చిలో కేంద్ర మంత్రివర్గం ఇండియా మిషన్ కోసం రూ. 10,371.92 కోట్ల బడ్జెట్‌ను ఆమోదించింది. ఈ మిషన్ ద్వారా ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యాల ద్వారా ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి ఉద్దేశించబడింది.

# మన దేశం అభివృద్ధి చెందాలంటే ..

**ఇంటర్‌నెట్ డెస్క్, తెలంగాణ ముచ్చట్లు :**



కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, వివిధ వ్యాపార వర్గాలు కేంద్ర బడ్జెట్‌పై పోస్ట్ బడ్జెట్ చర్చలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ.. బడ్జెట్ ప్రవేశ పెట్టిన తర్వాత దేశవ్యాప్తంగా చర్చలు నిర్వహిస్తున్నా మన్నారు. మొదట ముంబాయిలో రెండో చర్చ విశాఖలో నిర్వహించామన్నారు. విశాఖలో బడ్జెట్‌పై వివిధ వర్గాల ప్రజలను కలసి వారి సలహాలు, సూచనలు తీసుకున్నామని తెలిపారు. పోలవరం ప్రాజెక్ట్‌కి అధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వంగా కాకుండా తమ బాధ్యతగా సహకారం అందిస్తున్నామ న్నారు.విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ఎక్కువ మొత్తం కేటాయించినట్లు తెలిపారు. స్టీల్ ప్లాంట్‌ను పునరాభివృద్ధి చేయడానికి 11 వేల కోట్లు సహకారం అందిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అమరావతి రాజధానికి కూడా సహకారం అందిస్తున్నామని పేర్కొన్నారు. కేంద్రం, రాష్ట్రం కలిసి చేస్తున్న అన్ని ప్రాజెక్టులకు లోటు లేకుండా కేటాయింపులు చేస్తున్నట్లు తెలిపారు. సాంకేతిక సమస్యల వలన పోలవరం ప్రాజెక్ట్ ఆలస్యం అవుతుందని కామెంట్స్ చేశారు. విభజన సమయంలో పోలవరం పూర్తి చేస్తామని హామీ ఇచ్చామని, ఖచ్చితంగా పోలవరం ప్రాజెక్ట్‌ను పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. రూ. 12 లక్షల వరకు టాక్స్ కట్టే అవకాశం లేకుండా వెసులుబాటు ఇచ్చామన్నారు. సర్వీస్ సెక్టార్‌లో నిర్దిష్టమైన ఆదాయం వస్తుందని, ఇతర దేశాలు తరహాలో మన దేశం అభివృద్ధి చెందాలి అంటే ఆదాయ వనరులు పెంచుకోవాలని సూచించారు.ఈ క్రమంలోనే తాను పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురంలో నివసించి అక్కడ నీటి కష్టాలు అనుభవించినట్లు తెలిపారు. జల్ జీవన్ మిషన్ ద్వారా నేరుగా ఇంటికి మంచినీరు ఇచ్చే బృహత్తర ప్రాజెక్టును చేపడుతున్నామన్నారు. ఆత్మ నిర్బర్ భారత్, మేక్ ఇన్ ఇండియా లాంటి కార్యక్రమాలు చేపట్టకపోతే వినాయక చవితికి విగ్రహం తయారుచేసే మట్టిని కూడా ఇతర దేశాల నుంచి తెచ్చుకోవాల్సిన పరిస్థితి వచ్చేదన్నారు.విశాఖకు సమీపంలో ఫార్మా రంగం అభివృద్ధికి బల్క్ డ్రాగ్ పరిశ్రమలు విస్తృత పరిచామన్నారు. అయితే, అమెరికా అధ్యక్షుడు నిర్ణయంతో సుంకాలు పెరిగే అవకాశం ఉందన్నారు. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ అమెరికా వెళ్లి అక్కడ ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నారని తెలిపారు. అమెరికా సుంకాల పెంపు ప్రభావం మన దేశ ఆర్థిక స్థితిపై పడుతుందని వివరించారు. నూతన పద్ధతుల ద్వారా ఆదాయ పన్ను చెల్లింపు విధానం అనేది పన్ను చెల్లింపుదారులకు సులభతరమైన మార్గంగా చేయడం జరిగిందన్నారు. 9 కోట్ల మంది రిటర్న్ ఫైల్ చేస్తే, మూడు కోట్ల మంది మాత్రమే పన్ను చెల్లిస్తున్నారని తెలిపారు. కొత్త పన్ను వెసులుబాటు ద్వారా ఈ సంఖ్య మరింత తగ్గే అవకాశం ఉందని పేర్కొన్నారు.

# అమెరికాలో పని చేసి ఇండియాలో జాబ్‌కు అప్లై చేస్తే..

**ఇంటర్‌నెట్ డెస్క్, తెలంగాణ ముచ్చట్లు :**

గత 9 ఏళ్లుగా అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేసినట్టు సదరు టెకీ చెప్పుకొచ్చారు. తన తల్లిదండ్రులు వృద్ధులు కావడం, అనారోగ్యం బారిన పడటంతో వారి బాగోగులు చూసుకునేందుకు ఇండియా వస్తున్నట్టు తెలిపారు. మే నెలలో తాను భారత్‌కు షిఫ్ట్ అవుతానని అన్నారు. యూనివర్సిటీ మిషిగన్‌లో ఎమ్ఎస్ డిగ్రీ చేశానని, పైథాన్, డిజాంగో, జావా స్క్రిప్ట్, వీయూఈ.జేఎస్ పోస్ట్‌గ్రెస్ నైపుణ్యాలు ఉన్నాయని తెలిపారు. అనేక వెబ్ అప్లికేషన్లు, డాటా పైప్‌లైన్స్, డాటా విజువలైజేషన్స్ నిర్మించినట్టు వివరించారు. ఫుల్ స్టాక్ డమలప్‌మెంట్‌లో తనకు పూర్తిస్థాయి అనుభవం ఉందని తెలిపారు.ఇన్ని నైపుణ్యాలు, పని అనుభవం ఉన్నప్పటికీ భారత్‌లో జాబ్ దొరకడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. తాను 30 నుంచి 35 లక్షల శాలరీ ఆశిస్తున్నట్టు చెప్పుకొచ్చారు. ఎన్నో ఉద్యోగాలకు దరఖాస్తు చేసినా ఒకే ఒక సంస్థ నుంచి పిలుపు వచ్చిందని, కానీ ఇంటర్వ్యూ దశలో తన దరఖాస్తు తిరస్కరణకు గురైందని అన్నారు. తాను దరఖాస్తు చేసుకున్న ప్రతి జాబ్‌లో అర్హతలుగా క్లౌడ్ కంప్యూటింగ్, డాకర్, కూర్‌నెటీస్ అడుగుతున్నారని, కానీ తాను వీటిపై ఎప్పుడూ పనిచేయలేదని కూడా తెలిపారు.తన లాంటి సీనియర్‌కు ఇది తెలియాలని కంపెనీలు భావిస్తున్నాయని, ప్రస్తుత పరిస్థితుల్లో ఏం చేయాలో పాలుపోవట్లేదని అన్నారు. తన తల్లిదండ్రులకు ఆర్థికంగా అండగా ఉండాల్సిన సమయంలో జాబ్ దొరక్కపోవడం ఇబ్బందిగా మారిందని చెప్పారు. ఈ పరిస్థితుల్లో ఏం చేయాలో సలహా ఇవ్వండని నెటిజన్లను రెడిట్ వేదికగా అభ్యర్థించారు.'మీ కెరీర్ అంతా యూనివర్సిటీల్లో గడిపినట్టు కనిపిస్తోంది. భారత్‌లో దీన్ని కొంత అసాధారణ పరిస్థితిగా చూస్తారు" అని ఓ వ్యక్తి అన్నారు. ఏదైనా కాలేజీలో జాబ్ కోసం ప్రయత్నిస్తే బాగుంటుందని, కానీ అక్కడ శాలరీలు ఐటీ రంగంతో పోలిస్తే తక్కువగా ఉంటాయని మరికొందరు చెప్పారు. భారతీయ ఐటీ రంగంలో పోటీ ఎక్కువగా ఉందని, రిఫరల్స్ తప్పనిసరి అని మరికొందరు చెప్పారు. భారత్‌లో బ్రాంచ్‌లు ఉన్న ఏదైనా అమెరికా కంపెనీలో చేరి ఆ తరువాత భారత్‌కు బదిలీ కావాలని కూడా సూచించారు

# ఆగని మూగ జీవాల అక్రమ రవాణా

మొదటి పేజీ తరువాయి

భాగంగాగానే ఏటూరునాగారం మండలం రామన్న గూడెం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి అయన అనుచరులు ఇద్దరు అక్రమ రవాణాను చెక్‌పోస్టులు దాటించండంలో కీలకంగా వ్యవహరిస్తున్నారని సమాచారం. మూగ జీవాలను అక్రమంగా రవాణా చేసే సమయంలో ఈ ముగ్గురు వాహనాలకు కార్లలో ఏస్కార్ట్‌గా వ్యవహరిస్తూ చెక్‌పోస్టులు దాటించినందుకు చిన్న వాహనాలకు 3000, పెద్ద వాహనాలకు 5000 వేలు చార్జ్ చేస్తూ మూగ జీవాల రవాణా దారుల నుండి వసూళ్లు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

మారని తీరు..రూటు మార్చి తరలింపు.. మూగజీవాల ను నిబంధనలను ఉల్లాంఘిస్తూ అక్రమంగా తరలించే వారి తీరు మారడం లేదు.పోలీసులు పట్టుకుం టున్నారు అనే సమాచారం ఏస్కార్ట్‌ల ద్వారా తెలుసుకుంటున్న అక్రమార్కులు రూటు మార్చి మూగ జీవాలను తరలిస్తున్నారు. ఇందుకు ప్రధానంగా వీరు ఏంచుకున్న మార్గాలు. రామన్నగూడెం మీదుగా పప్కాపురం, పప్కాపురం మీదుగా గోగుపల్లి, శివా పురం, చిన్నబోయినపల్లి మీదుగా ములుగు జిల్లా కేంద్రాన్ని దాటిస్తున్నారు. మూగ జీవాలను అక్రమంగా కభేళాలకు తరలిస్తున్న వారిపై ములుగు జిల్లా పోలీసులు ఉక్కుపాదం మోపే దిశగా కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగానే గడిచిన రెండు నెలల వ్యవదిలో మూగజీవాలను అక్రమంగా తరలిస్తున్న వాహనాలను, వ్యక్తులను పోలీసులు పట్టుకుని కేసులు నమోదు చేసారు.

**రెండు నెలల్లో పట్టుకున్న వివరాలు..**

ఫిబ్రవరి 4వ తేదిన బోలేరో వాహనంలో నిబంధనలను ఉల్లాంఘిస్తూ మూగజీవాలను అక్రమంగా తరలిస్తుండగా ఏటూరునాగారం పోలిసులు పట్టుకుని కేసు నమోదు చేశారు.ఫిబ్రవరి 8వ తేదిన మూగ జీవాలను అక్రమంగా లారీలో తరలిస్తుండగా ఏటూరు నాగారం సీఐ అనుముల శ్రీనివాస్ స్వయంగా పట్టు కుని కేసు నమోదు చేశారు.మార్చి 2వ తేదిన 2 డీసీఎం కంటైనర్‌లలో 65 పశువులను అక్రమంగా తరలిస్తుండగా ఏటూరునాగారం ఏస్సై తాజుద్దీన్ పట్టుకుని కేసు నమోదు చేశారు.మార్చి3 వ తేదిన బోలేరో వాహనంలో పశువులను అక్రమంగా తరస్తున్న వాహనాన్ని ఏటూరునాగారం ఏస్సై తాజుద్దీన్ పట్టుకు ని కేసు నమోదు చేశారు.మార్చి 5వ తేదిన 4బొల˜రో వాహనాలలో 42 పశువులను వెంకటాపురం సిఐ బండారి కుమార్ పట్టుకుని కేసు నమోదు చేశారు.

# ఎస్సీ వర్గీకరణ ముసాయిదా బిల్లుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం

మొదటి పేజీ తరువాయి

కూడా అసమానతలు ఉన్నాయి. అందులో కొన్ని కులాలు ముందున్నాయి, మరి కొన్ని కులాలు వెనుకబడి ఉన్నాయని ఆయా కులాల వారు చెబుతూ వచ్చారు. దీనివల్ల ఎస్సీలకు మొత్తంగా ఇచ్చిన రిజర్వేషన్లను కొన్ని కులాలే ఉపయోగించుకుని ముందుకు వెళ్తున్నాయనీ, మిగతా వారు వెనుకబడే ఉంటున్నారనీ ఇతర కులాల వారు ఆరోపిస్తూ వస్తున్నారు.అందుకే ఎస్సీలకు ఇచ్చిన 15 శాతం రిజర్వేషన్‌ను తిరిగి, కులాల మధ్య విభజించి పంచాలనే డిమాండ్ వినిపించింది. ప్రధానంగా రిజర్వేషన్ ఫలితాలు మాలలు వారు ఎక్కువ అనుభవించారు కాబట్టి, ఎస్సీ కులాలను వర్గీకరణ జరపాలంటూ మాదిగలు పోరాడారు. మందకృష్ణ మాదిగ తెలుగునాట ఆ పోరాటంలో ముందు ఉండి అందరిని నడిపించారు.

# డోనాల్డ్ ట్రంప్ విధానాలను వ్యతిరేకించాలి..

మొదటి పేజీ తరువాయి

వేటాడుతున్నారని అన్నారు. భారతీయుల చేతులకు, కాళ్లకే బేడీలు వేసి జంతువులను వేధించి నట్లుగా వేధిస్తున్నట్లుగా కె.నారాయణ మండిపడ్డారు. దేశం విడిచి వెళ్లేందుకు వారికి సమయం ఇవ్వకుం డా ట్రంప్ దుర్మార్గుడిలా ప్రవర్తిస్తున్నారని అన్నారు. ప్రపంచ వనరులపై అమెరికా బ్లాక్ మెయిల్ చేసే స్థాయికి దిగజారుతోందని కె.నారాయణ అన్నారు. ఇతర దేశాల్లో ఉన్న సంపదను కొల్లగొట్టడమే అమెరికా ఎజెండాగా ఉందని ఆరోపించారు. ప్రపంచ దేశాలు అమెరికా విధానాలను వ్యతిరేకి స్తుంటే ప్రధాని మోదీ మాత్రం ట్రంప్‌కు రాయబారిగా పనిచేస్తున్నారని విమర్శించారు. దేశ నిబంధనలకు విరుద్ధంగా, అవమాన పరిచేవిధంగా, ఔన్నత్యాన్ని దెబ్బతీసే విధంగా ట్రంప్‌తో మోదీ చేతులు కలుపుతున్నారని మండిపడ్డారు. అమెరికా అప్పుల్లో ఉందని.. ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని.. వేలాదిగా ఉద్యోగాలు పోతున్నాయని చెప్పారు. వరల్డ్ బ్యాంక్ అండగా ఉంది కాబట్టి అమెరికా బతికిపోతుందని అన్నారు.బ్లాక్‌మెయిల్ రాజకీయాలతో డోనాల్డ్ ట్రంప్ ఇతర దేశాలను తనకింద పెట్టుకునే ప్రయత్నం చేస్తున్నారని కె.నారాయణ మండిపడ్డారు. ట్రంప్ విధానాలకు వ్యతిరేకంగా ప్రధాని మోదీ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తక్షణమే అమెరికా సామ్రాజ్యవాద విధానాలను మోదీ వ్యతిరేకించాలని సూచించారు.

# రోహిత్ ముందు 5 సవాళ్లు..

**తెలంగాణ ముచ్చట్లు, స్పోర్ట్స్ :**

2025: ఛాంపియన్స్ ట్రోఫీ-2025 ఆసాంతం దుమ్మురేపుతున్న భారత జట్టు.. ఇప్పుడు తుది పోరాటానికి సిద్ధమవుతోంది. న్యూజిలాండ్‌తో జరిగే సండే ఫైట్‌లో గనుక గెలిస్తే టీమిండియా ఒడిలో మరో ఐసీసీ ట్రోఫీ ఒదిగిపోతుంది. అయితే ఇది అంత ఈజీ కాదు. సారథి రోహిత్ శర్మ పలు సవాళ్లను దాటాల్సి ఉంటుంది. ఛాంపియన్స్ ట్రోఫీ-2025 ఆఖరుకు చేరుకుంది. ఈ ఆదివారం (మార్చి 9వ తేదీ) నాడు జరిగే ఫైనల్స్‌తో టోర్నమెంట్ ముగుస్తుంది. తుదిపోరులో తాడోపేడో తేల్చుకునేందుకు భారత్-న్యూజిలాండ్ సిద్ధమవుతున్నాయి. ఒక్క ఓటమి కూడా లేకుండా తుదిమెట్టుకు చేరుకున్న రోహిత్ సేన.. సండే ఫైట్‌లో కివీస్‌ను మరోమారు ఓడించాలని చూస్తోంది. గ్రూప్ దశలో మాదిరిగానే ఇంకోసారి బ్లాక్‌కాప్స్ పని పట్టాలని అనుకుంటోంది. ఇంకో ఐసీసీ ట్రోఫీని సొంతం చేసుకోవాలని ఉవ్విళ్లూరుతోంది. ఈ నేపథ్యంలో ఫైనల్స్‌కు ముందు రోహిత్ ఎదురుగా ఉన్న 5 సవాళ్లు ఏంటనేది ఇప్పుడు చూద్దాం..భారత జట్టులో అంతా బాగానే ఉన్నా గాయాలు టీమ్‌ను కొంత ఇబ్బంది పెడుతున్నాయి. ఈ మధ్యే జట్టులోకి రీఎంట్రీ ఇచ్చిన మహ్మద్ షమి పూర్తి ఫిట్‌గా లేడు. ఆసీస్‌తో జరిగిన సెమీస్ ఫైట్‌లో చీలమండ గాయం తిరగబెట్టడంతో అతడు కొద్దిసేపు గ్రౌండ్‌ను వీడాడు. ఫైనల్స్‌కు ముందు రెస్ట్ దొరికింది కాబట్టి అతడు ఫుల్ ఫిట్‌నెస్ సాధించొచ్చు. ఒకవేళ రికవర్ అవ్వకపోతే మాత్రం టీమ్‌కు బిగ్ మైనస్ అనే చెప్పాలి. షమి లాంటి వికెట్ టేకర్ లేకపోతే రోహిత్ సేనకు ఇబ్బందులు తప్పవు. కాబట్టి అతడి రికవరీపై టీమ్ మేనేజ్‌మెంట్, కెప్టెన్ హిట్‌మ్యాన్ ఫోకస్ చేయాల్సి ఉంటుంది. అతడు కోలుకోకపోతే హర్షిత్ రాణా, అర్ష్‌దీప్‌లో కండీషన్స్‌కు ఎవరు బాగా సూట్ అవుతారో వాళ్లను తీసుకోవచ్చు. ఛాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టు నుంచి అందరు ప్లేయర్లు తమ బెస్ట్ ఇస్తున్నారు. కానీ రోహిత్ శర్మ బ్యాట్ నుంచి ఇంకా భారీ ఇన్నింగ్స్ రాలేదు. దానికి ఫైనల్ వేదికైతే బాగుంటుందని అభిమానులు కోరుకుంటున్నారు. మంచి స్టార్ట్స్ అందిస్తున్నా ఎక్కువ ఓవర్లు ఆడలేకపోతున్నాడు రోహిత్. అతడు కనీసం 15 నుంచి 20 ఓవర్లు ఆడితే మ్యాచ్ స్వరూపమే మారిపోతుంది. కాబట్టి పట్టుదలతో క్రీజులో నిలబడటంపై అతడు దృష్టి పెట్టా లని ఎక్స్‌పర్ట్స్ సూచిస్తున్నారు. బౌలింగ్‌లో పెద్దగా ప్రభావం చూపలేకపోతున్న కుల్దీప్ యాదవ్ కూడా ఫామ్ మెరుగుపర్చుకోవాలని.. లేకపోతే ఫైనల్‌లో మనకే మైనస్ అనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.ఐసీసీ కప్పులు గెలవాలంటే టాలెంట్ ఉంటేనే సరిపోదు. ఫైనల్‌లో తీవ్ర ఒత్తిడిని తట్టుకొని నిలబడాలి. ఎంత ప్రెజర్ సిచ్యువేషన్ వచ్చినా భయపడకుండా బెస్ట్ ఇవ్వాలి. అలా చేయలేకే వన్డే ప్రపంచ కప్-2023 ఫైనల్‌లో కంగారూల చేతిలో రోహిత్ సేన భంగపడింది. కాబట్టి ఆ తప్పు రిపీట్ కాకుండా చూసుకోవాల్సిన అవసరం ఉంది.ఐసీసీ టోర్నమెంట్స్‌లో భారత్ మీద కివీస్‌కు మంచి రికార్డు ఉంది. అయితే ఈ మధ్య మన టీమ్ న్యూజిలాండ్‌ను వదలడం లేదు. ఈ ఛాంపియన్స్ ట్రోఫీ గ్రూప్ మ్యాచ్‌లో బ్లాక్‌క్యాప్స్‌ను ఓడించింది మెన్ ఇన్ బ్లూ. టీ20 వరల్డ్ కప్-2024లోనూ ఆ జట్టుకు భారత్ పంచ్ ఇచ్చింది. అయితే వన్డే వరల్డ్ కప్-2019లో తగిలిన గాయానికి, జరిగిన అవమానానికి ఇప్పుడు ప్రతీకారం తీర్చుకోవాల్సిందేనని ఫ్యాన్స్ అంటున్నారు. దుబాయ్ స్టేడియంలో చేజింగ్ అంత ఈజీ కాదు. కాబట్టి టాస్ కీలక పాత్ర పోషించే చాన్స్ ఉంది. సెమీస్‌లో అదే గ్రౌండ్‌లో భారత్ చేజ్ చేసి గెలిచింది. కానీ అన్నిసార్లు అలాగే జరగాలని భావించలేం. రోహిత్ టాస్ గెలిస్తే టీమిండియా సగం మ్యాచ్ గెలిచేసినట్లేనని ఎక్స్‌పర్ట్స్ అంటున్నారు. కానీ హిట్‌మ్యాన్ వరుసగా టాస్‌లు ఓడిపోతున్నాడు. ఈ నేపథ్యంలో టాస్ నెగ్గాలని కోరుకోవాల్సిందే. ఒకవేళ టాస్ ఓడినా ధైర్యంగా పరిస్థితుల్ని ఎదుర్కోవాలి.





## న్యూజిలాండ్ వర్సెస్ ఇండియా.. టోర్నీ ఫైనల్ ఖరారు



**ముంబై, తెలంగాణ ముచ్చట్లు :**

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో భారత్ ప్రత్యర్థి ఎవరో తేలింది. పాత కాపు కివీస్ తో అమీతుమీ తేల్చుకోనుంది. బుధవారం టోర్నీ రెండో సెమీస్‌లో దక్షిణాఫ్రికాపై 50 పరుగులతో విజయం సాధించిన న్యూజిలాండ్ దూసుకెళ్లింది. లాహోర్ లోని గఢాఫీ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ లో టాస్ నెగ్గి తొలుత బ్యాటింగ్ చేసిన కివీస్.. నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్లకు 362 పరుగులు చేసింది. ఓపెనర్ రచిన్ రవీంద్ర సెంచరీ (101 బంతుల్లో 108, 13 ఫోర్లు, 1 సిక్సర్) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. అతనితో పాటు మాజీ కెప్టెన్ కేన్ విలియమ్సన్ స్టన్నింగ్ శతకం (94 బంతుల్లో 102, 10 ఫోర్లు, 2 సిక్సర్లు) సత్తా చాటాడు. దీంతో న్యూజిలాండ్ టోర్నీ చరిత్రలో హైయెస్ట్ స్కోరు నమోదు చేసిన జట్టుగా రికార్డు నమోదు చేసింది. ఇక ఛేదనలో చోకర్స్ అనే ముద్రకు సఫారీలు న్యాయం చేశారు. 50 ఓవర్లలో 9 వికెట్లకు 312 పరుగులు చేశారు. దీంతో 50 పరుగులతో కివీస్ నెగ్గింది. విధ్వంసకర బ్యాటర్ డేవిడ్ మిల్లర్ అద్భుతమైన ఇన్నింగ్స్ (67 బంతుల్లో 100 నాటౌట్, 10 ఫోర్లు, 4 సిక్సర్లు)తో జట్టును గెలిపించేందుకు విఫలయత్నం చేశాడు. టోర్నీ చరిత్రలో అత్యంత వేగంగా సెంచరీ చేసినా లాభం లేకుండా పోయింది. అలాగే రస్సీ వాన్ డర్ డస్సెన్ (66 బంతుల్లో 66, 4 ఫోర్లు, 2 సిక్సర్లు) సత్తా చాటాడు. మిషెల్ శాంట్నర్ మూడు వికెట్లతో కెప్టెన్ గా జట్టును ముందుండి నడిపించాడు. ఈమ్యాచ్ లో గెలిచిన కివీస్ ఈనెల 9న దుబాయ్ లో జరిగే ఫైనల్లో భారత్ ను ఢీకొననుంది. భారీ టార్గెట్ ను చూసి ప్రొటీస్ ముందే చేతులెత్తేసింది. ఏ దశలోనూ మ్యాచ్ ను ఛేజ్ చేస్తుందని అనిపించలేదు. ఆరంభంలోనే ర్యాన్ రికెల్టన్ (17) వికెట్ కోల్పోయిన సఫారీలు వెనుకంజ వేశారు. ఆ తర్వాత కెప్టెన్ టెంబా బవూమా (71 బంతుల్లో 56, 4 ఫోర్లు, 1 సిక్సర్) తో కలిసి జట్టును ఆదుకునే ప్రయత్నాన్ని డస్సెన్ చేశాడు. వీరిద్దరూ చాలా నెమ్మదిగా ఆడటంతో స్కోరు వేగం మందగించింది. ముఖ్యంగా బవూమ జిడ్డుగా ఆడుతూ సహచర బ్యాటర్ పై ఒత్తిడి పెంచాడు. మరోవైపు డస్సెన్ మాత్రం కాస్త దూకుడుగా ఆడారు. నాకౌట్ లో ఛేజ్ చేసే సమర్థవంతమైన ప్రణాళికను ప్రొటీస్ రూపొందించలేకపోయింది. వీరిద్దరూ 105 బంతుల్లో 105 పరుగులు జత చేశారు. ఈ క్రమంలో 64 బంతుల్లో బవూమా, డస్సెన్ 51 బంతుల్లో ఫిఫ్టీలు పూర్తి చేసుకున్నారు. ఆ తర్వాత స్కోరు వేగాన్ని పెంచే క్రమంలో బవూమా ఔటయ్యాడు. జిడ్డు బ్యాటింగ్ కు తోడు, మిడిలార్డర్ వైఫల్యం సఫారీల కొంపముంచింది. ఐడెన్ మార్క్ రమ్ (31), హెన్రిచ్ క్లాసెన్ (3), వియాన్ మల్డర్ (8) విఫలమయ్యారు. అయితే మరో వైపు డేవిడ్ మిల్లర్ మాత్రం చివరికంటా పోరాటం చేసి, ఓటమి అంతరాన్ని తగ్గించే ప్రయత్నం చేశాడు. ఇక బౌలర్లు సమష్టిగా రాణించి, బ్యాటింగ్ ప్యారడైస్ పై ప్రొటీస్ ను కట్టడి చేశారు. మిగతా బౌలర్లలో మ్యాట్ హెన్రీ, గ్లెన్ ఫిలిప్స్ లకు రెండు, మిషెల్ బ్రేస్ వెల్, రచిన్ రవీంద్ర తలో వికెట్ తీశారు. ఇక ఈ మ్యాచ్ లో విజయం ద్వారా.. ప్రొటీస్ పై నాకౌట్ లో అజేయ రికార్డును కివీస్ నిలబెట్టుకుంది. మరోవైపు గ్రూప్-ఏ నుంచి ప్రాతినిధ్యం వహించిన రెండు జట్లు భారత్, కివీస్ ఫైనల్ కు చేరుకున్నాయి. దీంతో 2000 టోర్నీ ఫైనల్ మరోసారి రిపీట్ అయిందని పలువురు భావిస్తున్నారు. ఆ ఎడిషన్‌లో భారత్‌పై విజయం సాధించి, కివీస్ టోర్నీని నెగ్గింది. దీంతో ఆదివారం మ్యాచ్‌లో విజయం సాధించి, ప్రతీకారం తీర్చుకోవాలని భారత్ భావిస్తోంది.

## గుడ్‌బై చెప్పిన బంగ్లాదేశ్ క్రికెటర్ ముష్ఫికర్ రహీమ్



**తెలంగాణ ముచ్చట్లు, స్పోర్ట్స్ :**

బంగ్లాదేశ్ సీనియర్ క్రికెటర్ ముష్ఫికర్ రహీమ్( వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటించాడు. సోషల్ మీడియా అకౌంట్ ద్వారా బుధవారం రాత్రి తన నిర్ణయాన్ని వెల్లడించాడు. తాజాగా జరుగుతున్న ఛాంపియన్స్ ట్రోఫీలో 37 ఏళ్ల రహీమ్ ఆడాడు. అయితే ఆ జట్టు గ్రూప్ స్టేజ్‌లోనే నిష్క్రమించిన విషయం తెలిసిందే. వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటిస్తున్నానని, దేవుడికి కృతజ్ఞత చెప్పుకుంటున్నానని, ప్రపంచ స్థాయిలో తమ జట్టు పాక్షికంగా రాణించిందని, కానీ ప్రతిసారి జట్టు కోసం వంద శాతం అంకితభావంతో ఆడినట్లు చెప్పాడు. ఫేస్‌బుక్ పేజీలో రహీమ్ ఈ విషయాన్ని చెప్పాడు.2006లో వన్డేల్లో అరంగేట్రం చేశాడు రహీమ్. దాదాపు 20 ఏళ్లు ఆ జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. మొత్తం 274 వన్డేలు ఆడాడు. బంగ్లా తరపున అత్యధిక వన్డేలు ఆడిన క్రికెటర్‌గా ముష్ఫికర్ రహీమ్ నిలిచాడు. అతను వన్డేల్లో 36.42 సగటుతో 7795 రన్స్ చేశాడు. బంగ్లా బ్యాటర్ తమీమ్ ఇక్బాల్ ఒక్కడే రహీమ్ కన్నా ఎక్కువ పరుగులు చేశాడు. ముష్ఫికర్ తన కెరీర్‌లో 94 టెస్టులు, 102 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. టీ20ల నుంచి రహీమ్ రిటైర్మెంట్ ప్రకటించాడు. టెస్టుల్లో మాత్రం ఇంకా ఆడుతున్నాడు.50 ఓవర్ ఫార్మాట్‌లో ముష్ఫికర్ రహీమ్ 9 సెంచరీలు, 49 హాఫ్ సెంచరీలు చేశాడు. గడిచిన కొన్ని వారాలు తన కెరీర్‌లో ఛాలెంజింగ్‌గా మారాయని, కానీ వాస్తవాన్ని గ్రహించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు రహీమ్ తెలిపాడు. బ్యాటర్‌గానే కాదు.. కీపర్‌గా కూడా రహీమ్‌కు ప్రత్యేక గుర్తింపు ఉన్నది. ముషిఫికర్ తన వన్డే కెరీర్‌లో కీపర్‌గా 297 మందిని ఔట్ చేశాడు. ఆల్ టైం కీపర్ల లిస్టులో సంగక్కర, గిల్‌క్రిస్ట్, ధోనీ, బౌచర్ తర్వాత ముష్ఫికర్ నిలిచాడు.



## వుమెన్స్ నేషనల్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్

**ముంబై, తెలంగాణ ముచ్చట్లు :**

8వ ఎలైట్ మహిళల జాతీయ బాక్సింగ్ .. ఈనెల 21వ తేదీ నుంచి గ్రేటర్ నోయిడాలోని గౌతమ్ బుద్ధా యూనివర్సిటీలో జరగనున్నాయి. యూపీ బాక్సింగ్ అసోసియేషన్, వరల్డ్ బాక్సింగ్ అండ్ బాక్సింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహించనున్నారు. 1984, జనవరి ఒకటో తేదీ నుంచి 2005 డిసెంబర్ 31వ తేదీ మధ్య జన్మించిన వాళ్లు మాత్రమే ఈ పోటీలకు అర్హులు. ప్రతి రాష్ట్ర యూనిట్ నుంచి సుమారు 10 మం ది బాక్సర్లు పోటీపడేందుకు ఛాన్స్ ఇవ్వనున్నారు. మార్చి 10వ తేదీలో గా ఎంట్రీ ఇవ్వాల్సి ఉంటుంది. మార్చి 15వ తేదీన పేర్లను కన్ఫర్మ్ చేస్తారు.ఎలైట్ వుమెన్స్ నేషనల్ ఛాంపియన్‌షిప్ ద్వారా.. భవిష్యత్తు ఛాంపియన్లను తయారు చేయవచ్చు అని, యువ ట్యాలెంట్‌ను ప్రోత్సహి స్తున్నామని, వారిలో ఉత్తమ క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీస్తున్నామని, ఒలింపిక్స్ ప్రిపరేషన్‌లో ఇది భాగం అవుతుందని, రాబోయే మూడేళ్లలో బాక్సర్లను తీర్చిదిద్దవచ్చు అని బీఎఫ్ ఐ ప్రధాన కార్యదర్శి హేమంత కుమార్ కలితా తెలిపారు. మూడు రౌండ్ల ఫార్మాట్‌లో టోర్నమెంట్‌ను నిర్వహించను న్నారు. ప్రతి బౌట్‌లో మూడు నిమిషాల రౌండ్లు ఉంటాయి. ఒక నిమిషం రెస్ట్ పీరియడ్ ఉంటుం ది. టెన్ పాయింట్ స్కోరింగ్ సిస్టమ్ ను కచ్చితంగా అమలు చేయనున్నారు. వరల్డ్ బాక్సింగ్ టెక్నికల్ అండ్ కాంపిటీషన్ రూల్స్ ప్రకారం టోర్నీ నిర్వహించనున్నారు. ప్రతి రోజూ బాక్సర్లకు వెయిట్ టెస్ట్ చేయనున్నారు.





## రోహిత్ చెప్పిందే చేస్తున్నా..

**తెలంగాణ ముచ్చట్లు, స్పోర్ట్స్ :**

టీమిండియా స్టైలిష్ బ్యాటర్ కేఎల్ రాహుల్ జోరు మీదున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో అటు కీపింగ్‌తో పాటు ఇటు బ్యాటింగ్‌లోనూ అదరగొడుతూ భారత విజయాల్లో అతడు కీలకపాత్ర పోషిస్తున్నాడు. అలాంటోడు సారథి రోహిత్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. టీమిండియా స్టైలిష్ బ్యాటర్ కేఎల్ రాహుల్ ఫుల్ స్వింగ్‌లో ఉన్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీ ఆఖరి దశలో ఈ వికెట్ కీపర్, బ్యాటర్ ఫామ్‌ను అందుకున్నాడు. ఆస్ట్రేలియాతో జరిగిన నాకౌట్ ఫైట్‌లో ధనాధన్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. ఒక ఎండ్‌లో బౌండరీలు, సిక్సులతో ప్రత్యర్థుల మీద విరుచుకుపడిన రాహుల్.. మరో ఎండ్‌లో ఉన్న టాప్ బ్యాటర్ విరాట్ కోహ్లీ మీద ఉన్న ప్రెజర్‌ను తీసేశాడు. టీమ్ గెలుపులో కీలకపాత్ర పోషించిన రాహుల్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు. తన కెరీర్‌తో పాటు వన్డేల భవిష్యత్తు, ఛాంపియన్స్ ట్రోఫీ.. తదితర విషయాలపై అతడు రియాక్ట్ అయ్యాడు. హిట్‌మ్యాన్ మాట వింటున్నా తనను పట్టించుకోవట్లేదని అన్నాడు.గత కొన్నేళ్లుగా బ్యాటింగ్ ఆర్డర్‌లో 5వ స్థానంలో ఆడుతూ వచ్చానని.. కానీ ఇప్పుడు తనను కింద ఆడిస్తున్నారని రాహుల్ అన్నాడు. టీమ్ గెలుపు కోసం కెప్టెన్ రోహిత్ ఏం చెబితే అదే చేస్తున్నానని తెలిపాడు. అయితే తాను ఎక్కడ బ్యాటింగ్ చేస్తున్నాననేది చాలా మంది మర్చిపోతున్నారని చెప్పాడు. తన పెర్ఫార్మెన్స్‌ను పట్టించుకోవడం లేదని, తగిన గుర్తింపు దక్కడం లేదని ఇన్‌డైరెక్ట్ కామెంట్స్ చేశాడు. తనకు జట్టు ప్రయోజనాలే ముఖ్యమని.. టీమ్ గెలుపు కోసం ఏం చేయడానికైనా తాను సిద్ధంగా ఉంటానని రాహుల్ స్పష్టం చేశాడు.2020 నుంచి వన్డే టీమ్‌లో తాను ఐదో నంబర్‌లో బ్యాటింగ్ చేస్తూ వచ్చానని రాహుల్ చెప్పుకొచ్చాడు. కానీ తాను ఏ స్థానంలో ఆడతాననేది చాలా మంది మర్చిపోయారని వాపోయాడు. వన్డే సిరీస్‌లు తరచూ జరగకపోవడంతో ఏదైనా ఒక సిరీస్‌లో తాను రాణించినా ఎవరూ గుర్తుపెట్టుకోవడం లేదన్నాడు. వన్డే సిరీస్‌లకు మధ్య 4-5 నెలల గ్యాప్ వస్తుండటంతో తదుపరి సిరీస్‌లో ఏ ప్లేస్‌లో ఆడించాలి.. ఎక్కడ ఆడితే టీమ్‌కు బెటర్.. లాంటి విషయాలపై టీమ్ మేనేజ్‌మెంట్ పునరాలోచన చేస్తుందన్నాడు. అయితే ఎక్కడ ఆడమన్నా, ఏ రోల్ ఇచ్చినా 100 శాతం న్యాయం చేసేందుకు ప్రయత్నిస్తానని స్పష్టం చేశాడు. రోహిత్ చెప్పిన పని చేస్తానని.. అతడి నుంచి ఎంతో నేర్చుకున్నానని కేఎల్ పేర్కొన్నాడు. అతడు తనను చాలా సపోర్ట్ చేస్తాడని వ్యాఖ్యానించాడు. ఎప్పుడూ తనకు అండగా ఉండి.. టీమ్‌లో చోటుపై భరోసా ఇస్తాడని వివరించాడు

# బ్యాక్ టు బ్యాక్ శర్వా మూడు చిత్రాలు!

**తెలంగాణ ముచ్చట్లు, సినిమా :**
ఛార్మింగ్ స్టార్ శర్వానంద్ మార్చి 6. పుట్టారు. దాదాపు 38 సంవత్సరాల పాటు బాలీవుడ్ లో ఎలిజిబుల్ బ్యాచ్ లర్ గా ఉన్న శర్వానంద్ రెండేళ్ళ క్రితం రక్షితా రెడ్డిని వివాహం చేసుకున్నారు. ఇప్పుడు వారికో పాప కూడా. వ్యక్తిగత జీవితం సాఫీగా సాగిపోతున్నా... శర్వా కెరీర్ మాత్రం ఊహించని ఒడిదుడుకులతో సాగుతోంది. గత కొన్నేళ్ళుగా శర్వాకు హిట్ అనేది లేకుండా పోయింది. ప్రముఖ నిర్మాణ సంస్థలలో మూవీస్ చేస్తున్నా... అతను నమ్మకున్న దర్శకులు మాత్రం సాలీడ్ హిట్ ను శర్వాకు అందించలేకపోతున్నారు. గత యేడాది శర్వానంద్ నటించిన ఒకే ఒక్క సినిమా 'మనమే' విడుదలైంది. బాక్సాఫీస్ బరిలో విఫలమైన ఈ చిత్రం ఇప్పటి వరకూ ఓటీటీలో స్ట్రీమింగ్ కాలేదు. ఇటీవలే మార్చి 7 నుండి ఇది ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కాబోతోందనే వార్త వచ్చింది. ఓ రకంగా థియేటర్లలో ఈ సినిమాను మిస్ అయిన శర్వానంద్ అభిమానులకు ఇది అతను ఇస్తున్న బర్త్ డే కానుక అనుకోవచ్చు. ఇదిలా ఉంటే ప్రస్తుతం శర్వానంద్ మూడు చిత్రాలలో నటిస్తున్నాడు. మూడు సినిమాలూ సెట్స్ మీదనే ఉన్నాయి. సరిగ్గా ప్లాన్ చేసుకుంటే... ఈ మూడు కూడా ఈ యేడాది జనం ముందుకు వచ్చి నా ఆశ్చర్యపోనక్కర్లేదు. శర్వానంద్ 36వ చిత్రాన్ని అతని హోమ్ ప్రొడక్షన్ లాంటి యువీ క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తోంది. అభిలాష్ కంకర దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో మాళవికా నాయర్ హీరోయిన్. ఇది 1990లకు చెందిన కథ. జిబ్రాన్ దీనికి సంగీతం అందిస్తున్నాడు. అయితే ఇంతవ రకూ ఈ సినిమా టైటిల్ ను మేకర్స్ ప్రకటించలేదు. దీనితో పాటు శర్వానంద్ చేస్తున్న 37వ చిత్రం టైటిల్ ను సంక్రాంతి రోజున ఆ చిత్ర నిర్మాతలు ప్రకటించారు. దీనికి ఒకప్పటి బాలకృష్ణ చిత్రం 'నారీ నారీ నడుమ మురారీ' అనే పేరు ఖరారు చేశారు. 'సామజవర గమన' ఫేమ్ రామ్ అబ్బరాజు దర్శకత్వంలో ఈ చిత్రాన్ని అజయ్ సుంకర, కిశోర్ గరికపాటి నిర్మిస్తున్నారు. దీనికి విశాల్ చంద్రశేఖర్ సంగీత దర్శకుడు. ఇందులో సంయుక్త సాక్షి వైద్య హీరోయిన్లు. ఇక శర్వానంద్ నటిస్తున్న 38వ చిత్రాన్ని కె.కె. రాధామోహన్ నిర్మిస్తున్నారు.

సంపత్ నందిదర్శకత్వంలో ఇది పాన్ ఇండియా చిత్రంగా రూపుదిద్దుకుంటోంది. దీనికీ ఇంకా పేరు ఖరారు చేయలేదు. ఇదిలా ఉంటే... శర్వానంద్ బర్త్ డే




సందర్భంగా ఈ మూడు చిత్రాల నిర్మాణ సంస్థలతో పాటు పలువురు నిర్మాతలు, తోటి నటీనటులు కూడా శర్వానంద్ కు బర్త్ డే విషెస్ తెలియచేశారు. మరి ఈ సినిమాలతో అయినా శర్వానంద్ సక్సెస్ ట్రాక్ ఎక్కుతాడేమో చూడాలి.

# హీరోయిన్ ఏం చేసింది



**తెలంగాణ ముచ్చట్లు, సినిమా :**
'నాకు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ గారంటే చాలా ఇష్టం. 'ఖుషి' నాకు బాగా నచ్చింది. ఎన్ని సార్లు చూశానో కూడా లెక్కలేదు. అలాగే, 'పుష్ప'రాజ్ అల్లు అర్జున్ కూడా ఇష్టమే అన్నారు హీరోయిన్ దివ్య భారతి జీవీ ప్రకాష్ కుమార్ హీరోగా నటించడంతో పాటు నిర్మించిన సినిమా 'కింగ్స్టన్' ఈ శుక్రవారం తెలుగు, తమిళ భాషల్లో విడుదల అవుతోంది. ఇండియాలో ఫస్ట్ సి అడ్వెం చర్ థ్రిల్లర్ ఇది. ఇందులో దివ్యభారతి హీరోయిన్‌గా నటించారు. 'బ్యాచిలర్' తర్వాత జీవీ ప్రకాష్ కుమార్ సరసన మరోసారి నటించారు. శుక్రవారం సినిమా విడుదల అవుతున్న సందర్భంగా మీడియాతో ముచ్చటించారు. 'మహారాజా'లో కనిపించింది కాసేపే అయినా నాకు మంచి గుర్తింపు వచ్చింది. ఆ సినిమా తెలుగులో కూడా బాగా ఆడింది. తమిళంలో ఎంత మంచి పేరు వచ్చిందో... తెలుగులోనూ అంతే మంచి పేరు వచ్చింది. ఆ సినిమాతో కంపేర్ చేస్తే ఇది చాలా డిఫరెంట్ మూవీ. ఇండియాస్ ఫస్ట్ సీ అడ్వెంచర్ థ్రిల్లర్ సినిమా. అందులోనూ జీవీ ప్రకాష్ కుమార్ నిర్మాతగా చేస్తున్న తొలి సినిమా 'కింగ్స్టన్'లో నేను నటించడం సంతోషంగా ఉంది. ఫస్ట్ నాకు ఆఫర్ వచ్చినప్పుడు ఆయన ఒక్కరే నిర్మాత. తర్వాత జీ స్టూడియోస్ వచ్చింది. సినిమా కోసం జీవీ ప్రకాష్ కుమార్ చాలా కష్టపడ్డారు. 'బ్యాచిలర్'లో నేను సిటీ గాళ్ రోల్ చేస్తే... 'కింగ్స్టన్'లో ఒక పల్లెటూరి అమ్మాయి రోల్ చేశారు. చేపలు పట్టడం ఆ ఊరి ప్రజల జీవనాధారం. సముద్ర తీరం లోని ఆ ఊరంతా మత్యకారులు ఉంటారు. వాళ్ళు సముద్రంలో చేపలు పట్టడానికి ఎందుకు వెళ్లడం మానేశారు? వాళ్ళకు ఉన్న శాపం ఏమిటి? దాన్ని హీరో హీరోయిన్లు ఏం చేశారు? అనేది సినిమా చూసి తెలుసుకోవాలి. నాది హీరో గాళ్ ఫ్రెండ్ రోల్. ఊరిని కాపాడటం కోసం హీరో ప్రయత్నిస్తే హీరోయిన్ ఎలా సాయం చేసింది? అతనితో సముద్రంలో ఎందుకు వెళ్ళింది? అనేది సినిమా చూసి తెలుసుకోవాలి. 'కింగ్స్టన్'ను ఫ్రాంచైజీలో కూడా నా పాత్ర ఉంటుంది. తర్వాత పార్టుల్లో కూడా నా రోల్ కంటిన్యూ అవుతుంది. ఇందులో నేను యక్షన్ సీన్స్ చేశా. చాలా అరుదుగా ఇటువంటి క్యారెక్టర్లు లభిస్తాయి. ఫస్ట్ యాక్షన్ చేయడం కొంత థ్రిల్లింగ్ ఫీలింగ్. ఇందులో నేను రోప్ సీన్స్ చేశా. యాక్షన్ సీన్స్ చేయడం ఎంత కష్టం అనేది తెలిసింది. ఇటువంటి ఛాలెంజింగ్ ప్రాజెక్ట్ మరొకటి నాకు వస్తుందో లేదో తెలియదు. ఆల్రెడీ సినిమా చూశా. హ్యాపీగా ఉన్నాను. ఆడియన్స్ ఎప్పుడు సినిమా చూస్తారా? అని ఎగ్జైటెడ్ గా ఉన్నాను. తమిళంలో రెండు సినిమాలు చేశా. విడుదలకు సిద్ధంగా ఉన్నాయి. తెలుగులో రెండు ప్రాజెక్ట్స్ డిస్కషన్లో ఉన్నాయి.

# ఆర్టిస్టుల మొహాలు కనిపించడం లేదే అన్న భావన కలగదు



**తెలంగాణ ముచ్చట్లు, సినిమా :**
మొహాలు చూపించకుండా సినిమాను తీయడం అనేది ఇదివరకు వరల్డ్ వైడ్‌గా ఎవ్వరూ సాహసం చేయని ఓ జానర్. ఇలా ఆర్టిస్టుల్ని చూపించకుండా, అసలు ఎవ్వరూ కనిపించకుండా సినిమాను చూపించడం మామూలు విషయం కాదు. కానీ అలాంటి ఓ విభిన్న ప్రయత్నం చేస్తూ తీసిన చిత్రమే 'రా రాజా' పద్మిణి సినిమాస్ బ్యానర్ మీద బి.శివ ప్రసాద్ తెరకెక్కించిన చిత్రం 'రా రాజా'. మార్చి 7న ప్రేక్షకుల ముందుకు రానుందీ సినిమా. ఈ సందర్భంగా దర్శక, నిర్మాత బి.శివ ప్రసాద్ మీడియాతో ప్రత్యేకంగా ముచ్చటించారు. ఆయన చెప్పిన విశేషాలివే..'మాతృ సినిమాతో నిర్మాతగా మారాను. అయితే ఆ సినిమా టైంలోనే నాకు ఈ 'రా రాజా' ఆలోచన వచ్చింది. అలా నేనే నిర్మాతగా, దర్శకుడిగా ఈ ప్రాజెక్ట్ ప్రారంభించాను. ప్రస్తుతం ఆడియెన్స్ ఎవ్వరూ కూడా హీరో హీరోయిన్ల పేర్లు, మొహాలు చూసి సిని మాలకు రావడం లేదు. ట్రెండ్ మారింది.

కథ నచ్చితే, కంటెంట్ బాగుంట ే నే మూవీని చూస్తున్నారు. అలా ఓ కంటెంట్ బేస్డ్, కథా ప్రాధాన్యమున్న చిత్రాన్ని తీయాలని అనుకున్నాను. అందుకే ఈ 'రా రాజా' తీసా. ఇందులో నటీన టులు ఎవ్వరూ కనిపించకపోయినా అన్ని రకాల ఎమోషన్స్ ఉంటాయి. ఆ ఎమోషన్స్‌ను ఆడియెన్స్ ఫీల్ అవుతారు. లవ్, కామెడీ, హారర్ ఇలా ప్రతీ ఒక్కటీ ఇందులో ఉంటుంది. ఆద్యంతం అలరించేలా, అందరినీ చివరి వరకు ఎంగేజ్ చేసేలా ఉంటుంది. సినిమాకి టెక్నికల్ టీం బలం. కెమెరామెన్ రాహుల్ శ్రీవాత్సవ్ వల్లే సినిమా ఇంత బాగా వచ్చింది. శేఖర్ చంద్ర సంగీతం సినిమాకు మరో బలం. బీజీఎం సినిమాకు హైలైట్ అవుతుంది. థియేటర్ నుంచి బయటకు వచ్చిన తరువాత అందరూ ఆయన గురించి కచ్చితంగా మాట్లాడుకుంటారు. ఏ ఒక్కరినీ ఈ సినిమా నిరాశపరచదు. ఆర్టిస్టుల మొహాలు కనిపించడం లేదే? అనే భావన మాత్రం కలగదు. చివరి వరకు ఎంగేజ్ చేసేలా ఉంటుంది. మేం చేసిన ఈ ప్రయోగాన్ని అందరూ ఆదరించండి" అని అన్నారు.




## జాన్వీ కపూర్ ఫోటో..
# క్లారిటీ ఇచ్చిన టీమ్

**తెలంగాణ ముచ్చట్లు, సినిమా :**
అందాల తార జాన్వీ కపూర్, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్‌తో కలిసి ఆర్‌సి 6లో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఉప్పెన మూవీతో బాక్సాఫీస్ షేక్ చేసిన బుచ్చిబాబు సానా ఈ చిత్రాన్ని భారీ ఎత్తున తెరకెక్కిస్తున్నారు. గురువారం జాన్వీ కపూర్ పుట్టినరోజు సందర్భంగా ఆర్‌సి 16 టీం స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేసింది. జాన్వీ కపూర్‌కు శుభాకాంక్షలను తెలియజేస్తూ మేకర్స్ సెట్ నుండి ఆమె స్టిల్‌ను రిలీజ్ చేశారు. అయితే ఇది బిహైండ్ ది సీన్‌కు సంబంధించిన స్టిల్. ఇది అఫీషియల్ లుక్ కాదు అని టీం క్లారిటీ ఇచ్చింది. మొదటి షెడ్యూల్ సమయంలో మైసూర్‌లో క్లిక్ చేసిన సాధారణ ఫోటో అని స్పష్టం చేశారు. అయితే తాజాగా వచ్చిన లుక్ మెస్మరైజ్ చేస్తుంది. నవంబర్ 2024లో మైసూర్‌లో జరిగిన మొదటి షెడ్యూల్‌లో జాన్వీ కపూర్ పాల్గొన్నారు. హైదరాబాద్‌లో గురువారం ప్రారంభమైన కొత్త షెడ్యూల్‌లోనూ జాన్వీ కపూర్ పాల్గొనబోతోన్నారు. ఈ షెడ్యూల్ 12 రోజుల పాటు కొనసాగుతుంది. హీరో, హీరోయిన్, ఇతర ఆర్టిస్టులపై కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. ఈ చిత్రంలో 'కరుణాడ చక్రవర్తి' శివ రాజ్‌కుమార్, జగపతి బాబు, మీర్జాపూర్ ఫేమ్ దివ్యేందు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహమాన్ స్వరాలు సమకూరుస్తుండగా, ప్రముఖ కెమెరామెన్ రత్నవేలు విజువల్స్ అందిస్తున్నారు. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్‌గా వ్యవహరిస్తున్నారు. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు ఆర్‌సి 16ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు.

## తెలుగులోనూ తగ్గేదే లే
# అంటున్న విక్కీ కౌశల్

**తెలంగాణ ముచ్చట్లు, సినిమా :**
'ఛావా'సినిమా హిందీ వర్షన్ ఇప్పటికే విడుదలై ప్రపంచవ్యాప్తంగా రూ. 600 కోట్లకు పైగా గ్రాస్ ను వసూలు చేసింది. దాంతో దీనిని ఇతర భారతీయ భాషల్లోకి కూడా అనువదిస్తే బాగుంటుందని నిర్మాణ సంస్థ మాడ్డాక్ ఫిలిమ్స్ భావించింది. ఈ సినిమాను తెలుగు భాషల్లోకి అనువదించి, రెండు తెలుగు రాష్ట్రాలలోని థియేటర్లలో గీతా ఆర్ట్స్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ 7వ తేదీ విడుదల చేస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా ఓ సరికొత్త వివాదం చెలరేగింది. ముస్లిం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కు చెందిన కొందరు సభ్యులు ఈ సినిమా తమ మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందని నెల్లూరు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించారు. 'ఛావా' సినిమా ప్రదర్శనకు అనుమతి ఇవ్వద్దని కోరారు. అయితే... సెన్సార్ నుండి క్లియరెన్స్ పొంది, ఫిబ్రవరి 14 నుండి దేశ వ్యాప్తంగా ప్రదర్శితమౌతున్న ఈ చిత్రంపై ఇప్పుడు అభ్యంతరాలను వ్యక్తం చేయడం ఏమిటని కొందరు ప్రశ్నిస్తున్నారు. హిందూ రాష్ట్ర స్థాపన కోసం కృషి చేసిన ఛత్రపతి శివాజీ తనయుడు శంభాజీని మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు అతి క్రూరంగా హింసించాడని, మతం మారితే వదిలేస్తానని చెప్పినా అందుకు శంభాజీ అంగీకరించపోవడం దారుణంగా చంపించాడన్నట్టుగా 'ఛావా'లో లక్ష్మణ్ ఉటేకర్ చూపించాడు. హిందూ ధర్మాన్ని కాపాడటం కోసం శంభాజీ ప్రాణం త్యాగం చేసిన విధానాన్ని ఆసక్తికరంగా తెరకెక్కించంతో ఈ చిత్రానికి అన్ని చోట్ల నుండి మంచి స్పందన లభిస్తోంది. అయితే ఈ సినిమాకు లభిస్తున్న ఆదరణను తట్టుకోలేని కమ్యూనిస్టులు కొందరు శంభాజీలోని చీకటి కోణాలు ఇవంటూ సోషల్ మీడియాలో ప్రచారం మొదలు పెట్టారు. దానికి హిందుత్వ వాదులు దీటుగా బదులిస్తున్నారు. ఏదేమైనా ఇటీవలి కాలంలో ఏ సినిమాకూ జరగనంత చర్చ 'ఛావా' గురించి సోషల్ మీడియాలో జరుగుతోంది.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala, Dharmasag Hanmakonda, 506151.Editor:BOLLEPAKA RAJESH. RNI:TELTEL/2013/ 88710. Contact: 9493669669. Email: telanganamuchatlu.in@gmail.com.Website : www.telanganamuchatlu.in